తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

8 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 36

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# ఆరు ప్రాజెక్టులపై సర్కార్ దృష్టి

- తక్కువ ఖర్చు..ఎక్కువ ఆయకట్టు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు ప్రాధాన్యత
- వచ్చే మార్చి నాటికి పూర్తి చేయాలని నిర్ణయం

**తరంగాలు- హైదరాబాద్**

రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న పలు సాగునీటి ప్రాజెక్టులను వీలైనంత తొందరగా వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇప్పటికే ఖర్చుపెట్టి, గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. వీటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీటిని -మిగతా 2 లో



# బోనమెత్తిన గోల్కొండ

- ఘనంగా జాతర షురూ
- జగదాంబిక అమ్మవారికి భక్తుల మొక్కులు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు, స్పీకర్
- అలరించిన పోతురాజుల విన్యాసాలు

**తరంగాలు- హైదరాబాద్**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆషాఢమాసంలో నిర్వహించే ఈ బోనాల జాతర ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. తొలి బోనం(బంగారు బోనం) .. గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి(ఎల్లమ్మ) అమ్మవారికి ఆలయ కమిటీ సమర్పించడంతో జాతర షురూ అయ్యింది. జగదాంబికా అమ్మకు ప్రత్యేక పూజల అనంతరం అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అత్యంత

-మిగతా 2 లో



# కేరళలో డిజిటల్ విద్య భేష్

- అది అన్ని దేశాలకూ మోడల్
- ఎడ్‌టెక్ నమూనాపై యూనిసెఫ్ ప్రశంసలు

**తరంగాలు-తిరువనంతపురం**

అక్షరాస్యతలో అగ్రభాగాన ఉన్న కేరళ..విద్యారంగంలో సమూల మార్పులతో ముందుకెళ్తోంది. దేశ,విదేశాల్లోనూ కేరళ చదువు గురించి చర్చించుకునే స్థాయికి ఎదిగింది. తాజాగా యూనిసెఫ్ కేరళలోని పినరయి సర్కారును ప్రశంసించింది. విద్యాబోధన జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసింది. యూనిసెఫ్ ఇండియా విద్యా నిపుణురాలు ప్రమీలా మనోహరన్ నుంచి కేరళ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి రాణీ జార్జ్ అధ్యయన నివేదిక ప్రతిని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పినరయి విజయన్, సాధారణ విద్యా శాఖ మంత్రి వి.శివకుట్టి హాజరయ్యారు. విద్యకు సంబంధించిన మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం (క్రైట్) కార్యక్రమాన్ని కేరళ అమలు చేస్తోంది. రాష్ట్రంలోని 2,174 ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని -మిగతా 2 లో



# పూరీలో జగన్నాథ రథయాత్ర ప్రారంభం

**పూరీ:** వేలాదిగా తరలివచ్చిన భక్తుల మధ్య పూరీలో జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభమయింది. వేరువేరు రథాల్లో కొలువుతీరిన జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలను పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద సరస్వతి తన శిష్యులతో దర్శించుకున్న తరువాత, పూరీ రాజు బంగారు చీపురుతో రథాలను శుభ్రం చేసిన తరువాత సాయంత్రం 5:20 గంటలకు ఈ యాత్ర ప్రారంభమయింది. -మిగతా 2 లో

# తెలంగాణ నుంచి టీడీపీని వేరు చేయులేరు



- త్వరలో రాష్ట్రంలో పార్టీకి పునర్వైభవం రెండు తెలుగు రాష్ట్రాలు.. నాకు రెండు కండ్లు
- రాష్ట్రాలుగా విడిపోయినా.. తెలుగు జాతి ఒక్కటే
- హైదరాబాద్‌లో టీడీపీ చేసిన అభివృద్ధినే కొనసాగించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు
- విభజన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటాం
- తెలంగాణ టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో అధినేత చంద్రబాబు

**తరంగాలు--హైదరాబాద్**

"తెలంగాణ ప్రజల నుంచి తెలుగు దేశాన్ని వేరు చేయలేరు. తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది. తెలంగాణలో పార్టీకి మళ్లీ పునర్వైభవం వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కండ్లు. రాష్ట్రాలుగా విడిపోయినా తెలుగు జాతి ఒక్కటే. ఈ గడ్డపై పుట్టిన ఇద్దరు మహనీయులు తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఒకప్పుడు మదరాసి అని పిలిచే దశ నుంచి తెలుగు వారికి గుర్తింపు -మిగతా 2 లో

# భారత్‌లో అసమానతలు



- ప్రాంతీయంగా, సామాజికంగా ఆందోళన కలిగిస్తున్న పరిస్థితులు
- పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య పెరుగుతున్న అంతరం
- ప్రాథమిక సౌకర్యాలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో కనిపిస్తున్న తేడా
- దేశంలోని పరిస్థితులపై మేధావులు, నిపుణుల ఆందోళన

**తరంగాలు-న్యూఢిల్లీ :**

మోడీ పాలనలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మధ్య అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. ప్రాథమిక సౌకర్యాలు, సామాజిక భద్రత వంటి పలు అంశాల్లో ఈ తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని నిపుణులు, మేధావులు అంటున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య పెరుగుతున్న ఈ విభజనలను తగ్గించటానికి ప్రాంతీయ అసమతుల్యతలను పరిష్కరించటం, సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించటం, సామాజిక భద్రతను బలోపేతం చేయటం, విద్యలో పెట్టుబడులు -మిగతా 2 లో

# నీట్ సిలబస్ తగ్గటమే పెద్ద కారణం

- కచ్చితమైన నీట్ స్కోర్‌లపై ఎన్‌టిఎ వెల్లడి




**తరంగాలు-న్యూఢిల్లీ :**

సిలబస్‌లో గణనీయమైన తగ్గింపు కారణంగా అండర్ గ్రాడ్యుయేట్ నేషనల్ ఎలిజిబిలిటీ-కమ్-ఎంట్రన్స్ టెస్ట్(నీట్-యూజీ) 2024లో 61 మంది విద్యార్థులు కచ్చితమైన 720/720 స్కోర్‌లను సాధించారని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) సుప్రీంకోర్టుకు వివరించింది. "61 మంది అభ్యర్థులు -మిగతా 2 లో

## పూరీలో జగన్నాథ రథయాత్ర ప్రారంభం

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు రథం యొక్క తాళ్లను లాగి ఈ యాత్రను ప్రారంభించారు. ముందుగా బలభద్రుడు, తరువాత దేవి సుభద్రా, జగన్నాథుడి రథాలు సాగుతాయి. జగన్నాథుడి ఆలయం నుంచి 2.5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండిచా ఆలయం వరకూ ఈ యాత్ర సాగుతోంది. రథాల ముందు కళాకారుల బృందాలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ముందుకు సాగాయి. వేలాది మంది 'జై జగన్నాథ్' అంటూ నినాదాలు చేస్తూ రథయాత్ర వెంటసాగారు. ఈ రథయాత్ర కోసం పూరీ పట్టణానికి దాదాపు 10 లక్షల మంది తరలివచ్చి ఉంటారని అంచనా. అలాగే, 53 ఏళ్ల తరువాత ఈ రథయాత్రను రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. కేవలం రథయాత్ర ప్రాంతంలోనే 180 ప్లాటూన్ల (ఒక ప్లాటూన్‌లో 30 మంది సిబ్బంది ఉంటారు) సిబ్బందిని మోహరించినట్లు పూరీ ఎస్‌పి పినాక్ మిశ్రా తెలిపారు. కృత్రిమ మేథస్సు ఆధారిత సిసిటివి కెమెరాలను పూరీ వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు ఏడీజీ (శాంతిభద్రతలు) సంజరుకుమార్ తెలిపారు. పూరీ పట్టణంతో పాటు సముద్ర తీరం వెంబడి మొత్తం 46 అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేసినట్లు అగ్నిమాపక శాఖ డిజి సుధాంశు సారంగి తెలిపారు. అలాగే అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో యాత్రీకులపై నీళ్లు చిలకరించినట్టు చెప్పారు.

రథయాత్రలో అపశృతి

ఊపిరాడక ఒకరి మృతి..పలువురికి గాయాలు

రథయాత్రలో అపశృతి చోటు చేసుకుంది. రథం లాగుతుండగా భారీ జనం మధ్యలో ఒక భక్తుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. మృతుడ్ని ఇంకా గుర్తించలేదు. దాదాపు 300 మందికి స్వల్పగాయలైనట్లు సమాచారం. గాయాల పాలైన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## కేరళలో డిజిటల్ విద్య భేష్

(మొదటి తరువాయి)

చేపట్టారు. ఈ నేపథ్యంలో యునిసెఫ్ ఇండియా అధ్యయనం కైట్ కార్యక్రమంపై దృష్టి సారించింది. ఈ అధ్యయనం పది సిఫారసులు చేసిందని అధికార ప్రకటనలో తెలియజేశారు. కేరళలో కైట్ ఆధ్వర్యంలోని ఎడ్‌టెక్ నమూనా కార్యక్రమం లాభాలు ఆశించే అమ్మకందారులపై ఆధారపడడం లేదు. దీనిని ఇతర ప్రాంతాలలో కూడా అమలు చేయవచ్చునని నివేదిక తెలిపింది. ఓపెన్-సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి కేరళ రూ.3,000 కోట్లు ఆదా చేసిందని చెప్పింది. కైట్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఫిన్లాండ్ సైతం ఆసక్తి చూపింది. కేరళను విజ్ఞాన, ఆర్థిక సమాజంగా మార్చేందుకు లిటిల్ కైట్ చర్యలు దోహదపడతాయని నివేదిక తెలిపింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీస్తుందని, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాన్ని అందిస్తుందని వివరించింది. బాలికల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా స్టెమ్ క్షేత్రాల్లో లింగ అసమానతలను తొలగించడానికి కృషి చేస్తుందని చెప్పింది. అంతేకాక ఈ కార్యక్రమం కారణంగా ప్రైవేటు పాఠశాలలకు చెందిన అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారు. లిటిల్ కైట్ కార్యక్రమాన్ని అన్ని హైస్కూళ్లకు, ఉన్నత విద్యా స్థాయికి విస్తరించాలని యునిసెఫ్ అధ్యయనం సూచించింది

## భారత్‌లో అసమానతలు

(మొదటి తరువాయి)

పెట్టటం, భారతీయ సమాజంలోని అన్ని వర్గాలకూ సమాన అవకాశాలను పెంపొందించటం వంటివి చాలా అవసరమని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్స్ స్టడీస్ (సీఎన్‌ఈఎస్) పరిశోధకులు రూపొందించిన 'యాక్సెస్ (ఇన్) ఈక్వాలిటీ ఇండెక్స్' నివేదిక పలు అంశాలను వెల్లడించింది. యాక్సెస్ (ఇన్) ఈక్వాలిటీ ఇండెక్స్ అధ్యయనం భౌగోళిక ప్రాంతాలు, సామాజిక సమూహాలు రెండింటిలోనూ భారతదేశాన్ని పీడిస్తున్న అసమానతలపై చర్చిస్తుంది. భారత్‌లో 68 కుటుంబాలు ఉన్న జనాభాలో దాదాపు 70 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అయితే 32 శాతం కుటుంబాలతో కూడిన జనాభాలో 29.2 శాతం మంది పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించినప్పుడు ఈ విభజన ప్రత్యేకంగా కనిపిస్తుంది. జల్ జీవన్ మిషన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలు సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, కేవలం 22.5 శాతం గ్రామీణ కుటుంబాలు ఏడాది పొడవునా నీటిని పొందుతున్నాయి. అయితే పట్టణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 58.9 శాతంగా ఉన్నది. పారిశుధ్యం విషయంలోనూ రెండు ప్రాంతాల మధ్య అసమానతలు కనిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 68.8 శాతంతో పోలిస్తే.. 80 శాతం పట్టణ గృహాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ, పరిమిత మౌలిక సదుపాయాలు, భౌగోళిక తీరు, పేదరికం వంటి సవాళ్లు గ్రామీణ వర్గాలకు మరుగుదొడ్ల భద్రతను మరింత కష్టతరం చేస్తాయి. శుభ్రమైన వంట ఇంధనానికి అంతరం విస్తరించింది. దాదాపు అన్ని పట్టణ కుటుంబాలు (92శాతం) శుభ్రమైన వంట ఇంధనాన్ని ఉపయోగించుకుంటాయి. అయితే గ్రామీణ కుటుంబాల్లో సగం (49.8 శాతం) మాత్రమే అలా చేస్తున్నాయి. ఆసక్తికరంగా, మొబైల్ ఫోన్ వినియోగం రెండు ప్రాంతాలలో దాదాపు సమానంగా ఉన్నది. ఇది గ్రామీణ ప్రాంతాల్లో 93.3 శాతం, పట్టణాల్లో 96.6 శాతంగా ఉన్నది. అయితే, ఇంటర్నెట్ స్వీకరణను చూసినప్పుడు డిజిటల్ విభజన స్పష్టంగా కనిపిస్తున్నది. పట్టణ ప్రాంతాల్లో 64.6 శాతంతో పోలిస్తే గ్రామీణ నివాసితులలో కేవలం 41 శాతం మందికి ఇంటర్నెట్ సదుపాయం ఉన్నది. సామాజిక గుర్తింపు విషయానికొస్తే.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చెందిన 50 శాతం కంటే తక్కువ కుటుంబాలు ఏడాది పొడవునా నల్లా(కుళాయి) నీటిని పొందటానికి స్థిరమైన సౌకర్యాన్ని కలిగి ఉన్నాయి. ముఖ్యంగా, ఎస్టీ జనాభాలో కేవలం 19.5 శాతం మందికి మాత్రమే ఏటా పైపుల ద్వారా నీటికి తగినంత యాక్సెస్ ఉన్నది. హౌసింగ్‌లో.. దాదాపు 50 శాతం కుటుంబాలు క్యాటగిరీతో సంబంధం లేకుండా.. మొదటిసారిగా ఇంటిని కొనుగోలు చేయటం, నిర్మించటం వంటివి చేశాయి.

# బోనమెత్తిన గోల్కొండ

(మొదటి తరువాయి)

భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు. ఈసారి కుమ్మర్ల బోనం పేరుతో భారీగా మహిళలతో 500 బోనాలను అమ్మకు అర్పించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, స్పీకర్ ప్రసాద్ కుమార్, మేయర్ విజయలక్ష్మి హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం లంగర్‌హౌస్ నుంచి గోల్కొండ వరకు తొట్టెలు, బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు మధ్యాహ్నం 1.30 గంటలకు కోటలోని బడాబజార్‌లో ఉన్న ఆలయ పూజారి ఇంటికి చేరుకుంది. పూజారి ఇంట్లో ఉన్న ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కంకణధారణతో కోటలోకి ప్రవేశించారు. అనంతరం కోటపై ఉన్న జగదాంబిక మహంకాళి(ఎల్లమ్మ)కి బోనం సమర్పించారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు అమ్మవారికి సమర్పించే బోనం ముందు కోలాటలు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో చేస్తున్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లంగర్‌హౌజ్‌లో ప్రారంభమై శోభాయమానంగా సాగిన ఊరేగింపు గోల్కొండ కోటకు చేరిన తర్వాత అమ్మవారి విగ్రహాలను ఆలయంలో ఉంచి పూజలను నిర్వహించారు. గోల్కొండ బోనాల సందర్భంగా నగరంతో పాటు చుట్టుపక్కనున్న జిల్లాలైన సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి భక్తులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచే కోటలోనే బోనం(ప్రసాదం) వండి, ఒడిబియ్యాలు సమర్పించారు. దీంతో కోటలోపల పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. గోల్కొండ బోనాలకు తరలి వచ్చే భక్తుల కోసం ప్రభుత్వ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది. కోట ప్రారంభం నుంచి బోనాలు సమర్పించే ప్రాంతం వరకు తాగునీటికి ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలు: మంత్రులు కొండా, పొన్నం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను ప్రజలకు కనువిందు కలిగించేలా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల మహోత్సవాల్లో భాగంగా ఆదివారం లంగర్‌హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన బోనాలు, తొట్టెల, రథం ఊరేగింపు కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కలసి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బోనాల్లో పట్టు వస్త్రాలను సమర్పించే అవకాశం మహిళగా తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ప్రశాంత వాతావరణంలో బోనాలు సమర్పించుకొని ఇండ్లకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీస్‌శాఖను ఆదేశించామని తెలిపారు. విద్యుత్, నీటి సౌకర్యం, వైద్య సేవలు అందించేందుకు సంబంధిత శాఖలను ఆదేశించామన్నారు. గతంలో నిర్వహించిన బోనాలను మరిపించే విధంగా ఈసారి 10 శాతం నిధులు పెంచి దేవాలయాలకు అందించినట్టు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నెల రోజులుగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ పక్షాన సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ప్రజల సహాయ, సహకారాలు కావాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోతరాజులతో కలిసి నృత్యం చేశారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలతో కొండపైకి తొట్టెల రథం ఊరేగింపు జరిగింది. అనంతరం మంత్రులు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ , దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మెన్ అరవింద్ మహేష్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు ప్రాజెక్టులపై సర్కారు దృష్టి

(మొదటి తరువాయి)

అందించే ప్రాజెక్టులపై సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. ఆ మేరకు అటు గోదావరి బేసిన్‌తో పాటు ఇటు కృష్ణా బేసిన్‌లో అర్థాంతరంగా ఆగిపోయిన ప్రాజెక్టుల వివరాలన్నీ ఇరిగేషన్ ఇంజినీర్ల నుంచి తెప్పించుకున్నారు. ఇందులో భాగంగా గోదావరి బేసిన్‌లో ఉన్న నీలం వాగు, పింప్రి ప్రాజెక్టు, పాలెం వాగు, మత్తడి వాగు, ఎస్సారెస్పీ స్టేజీ 2, సదర్మట్ ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి పనులు పూర్తి చేసేందుకు దాదాపు రూ.241 కోట్లు ఖర్చవుతుందనీ, దాదాపు 48 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని ఇరిగేషన్ విభాగం అంచనాలు రూపొందించింది. తక్కువ నిధులతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల పనులను వీలైనంత తొందరగా చేపట్టాలనీ, వచ్చే ఏడాది మార్చి నాటికి వందకు వంద శాతం పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకు వీలుగా లక్ష్యాలు నిర్దేశించుకోవాలనీ, సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నీలంవాగు ద్వారా మంచిర్యాల జిల్లా, పింప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నిర్మల్ జిల్లా, పాలెం వాగుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మత్తడివాగుతో ఆదిలాబాద్ జిల్లా, ఎస్సారెస్పీ స్టేజీ 2తో వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, జనగాం, సూర్యాపేట జిల్లాలకు, సదర్మట్ ప్రాజెక్టుతో నిర్మల్ జిల్లాలోని రైతులకు సాగునీరు అందుతుంది. రైతులకు సాగునీటిని అందించాలంటే ఆయకట్టు భూములకు నీళ్లను పారించే డిస్ట్రిబ్యూటరీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేండ్లలో చేపట్టిన ప్రాజెక్టులన్నీ బ్యారేజీలు, పంప్ హౌజులకే పరిమితమయ్యాయి. భారీగా అప్పులు తెచ్చి కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించటం తప్ప మెయిన్ కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు, ఆయకట్టుకు నీటిని అందించే కాల్వలు నిర్మించకుండానే వదిలేసింది. అదే తరహాలో గత ప్రభుత్వం చేపట్టిన చాలా ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. ఇటీవల పలు దఫాలుగా ఈ ప్రాజెక్టులపై చర్చించిన ముఖ్యమంత్రి తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టులు, వీలైనంత తొందరగా సాగునీటిని అందించేందుకు వీలున్న ప్రాజెక్టులను చేపడితే రైతులకు మేలు జరగుతుందనీ, అందుకు అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## తెలంగాణ నుంచి టీడీపీని వేరు చేయలేరు

(మొదటి తరువాయి)

తెచ్చిన నాయకులు నందమూరి తారక రామారావు అయితే, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి పీవీ నర్సింహరావు అయినందుకు గర్వంగా ఉంది." అని తెలుగుదేశం పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారి హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. తెలుగు జాతిలాగే టీడీపీ కూడా అనేక సంక్షోభాలను ఎదుర్కొందనీ, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుంటూ పార్టీ ఎదిగిందని చంద్రబాబు గుర్తు చేశారు. తెలంగాణలో అధికారం లేకున్నా కార్యకర్తలు పార్టీని వదల్లేదని కొనియాడారు. ఇక్కడి టీడీపీ శ్రేణులు ఏపీలో తన విజయానికి కృషి చేశారని అన్నారు. నన్ను ఏ కారణం లేకుండా జైల్లో పెట్టిన సమయంలో నగర వాసులు చూపించిన చొరవ మర్చిపోలేనని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలో నెంబర్ వన్ కావడానికి ఆనాడు టీడీపీ సర్కార్ వేసిన పునాదులే కారణమని చెప్పారు. "తెలంగాణలో మేం నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికాం. నా తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఆ అభివృద్ధిని కొనసాగించాయి. ఫలితంగా పదేండ్లలో దేశంలోనే అత్యంత ధనవంతమైన రాష్ట్రంగా అభివృద్ధి చెందితే, ఏపీ అట్టడుగుకు పడిపోయింది. తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,80,754 కాగా, ఏపీ తలసరి ఆదాయం రూ.2,19,518 మాత్రమే. రాష్ట్ర విభజన జరిగేటప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంతో పోల్చితే 35 శాతం వ్యత్యాసం ఉంది. దాన్ని ఐదేండ్లలో 27.5 శాతానికి తగ్గించాను. ఆ తర్వాత ఏపీలో అధికారం చేపట్టిన జగన్ సర్కార్ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. విభజన నష్టాల కంటే జగన్ పాలన వల్లే ఏపీ తీవ్రంగా నష్ట పోయింది" అని బాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్బందుల్లో ఉన్న ఏపీని మళ్లీ గట్టెక్కించే బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాడు విజన్ గురించి మాట్లాడితే ఎగతాళి చేసిన వారే నేడు మెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. "విజన్ 2020 అంటే 420 అని మాట్లాడారు. 2047 నాటికి మన దేశం ప్రపంచంలోనే నెంబర్-1 గా ఉంటుంది. వికసిత్ భారత్‌లో నెంబర్ వన్‌గా తెలంగాణ, ఏపీ ఉంటాయి. ఉద్యోగాలు చేయడం కాదు, వాటిని ఇతరులకు ఇచ్చే స్థాయికి రావాలని తెలుగు ప్రజలను కోరుతున్నాను" అని అన్నారు. 2024లో 1995 సీబీఎన్‌ను చూస్తారన్న ఆయన, అప్పుడు ఎలా పనిచేశానో ఇప్పుడు అలాగే చేస్తానని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల మధ్యనున్న సమస్యలు పరిష్కరించుకుందామని తానే రేవంత్‌రెడ్డికి లేఖ రాశానని గుర్తు చేశారు. విడిపోయినా సమస్యలపై అన్నదమ్ముల్లా పోరాడి ఐకమత్యంగా ఉండాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## నీట్ సిలబస్ తగ్గటమే పెద్ద కారణం

(మొదటి తరువాయి)

కచ్చితమైన స్కోర్ చేయటంలో అత్యంత ప్రముఖమైన అంశం.. సిలబస్‌లో తగ్గింపు. ఇది అభ్యర్థులు కోర్ కాన్సెప్ట్‌లపై దృష్టి పెట్టటానికి, మహమ్మారి కారణంగా చదువును పూర్తి చేయటంలో సవాళ్లను ఎదుర్కొన్న విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించడానికి దోహదపడింది" అని ఎన్‌టిఎ వివరించింది. 2023లో హాజరైన అభ్యర్థుల సంఖ్య 20,38,596 కాగా, 2024లో హాజరైన అభ్యర్థుల సంఖ్య 23,33,297కి పెరిగిందని వివరించింది. విద్యార్థుల పట్ల ఉన్న ఆందోళనకు వ్యక్తీకరణగా గత సంవత్సరంతో పోలిస్తే 2024లో సిలబస్‌ను తగ్గించినట్టు పరీక్షా ఏజెన్సీ తెలిపింది.



తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# బీసీ నాయకులు వి.హనుమంతరావు (విహెచ్) ను రాజ్యసభ కు నామినేట్ చేయాలి

**–తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**




**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**

భారతా రాష్ట్ర సమితి నుంచి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు ద్వారా ఖాళీ అయిన రాజ్యసభ సీటును ప్రజా నాయకుడు సీనియర్ బిసి నాయకులు గాంధేయవాది, గాంధీ ఫ్యామిలీకి విధేయుడు బలహీన వర్గాలకోసం పేదల కోసం నిరంతరం నిస్వార్థంగా పని చేసే నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు కి ఆ రాజ్యసభ సభ్యునిగా అవకాశం ఇచ్చి ఆయన సేవలను మరింతగా సమాజానికి అందియాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ అన్నారు వి హనుమంతరావు ఐదు దశాబ్దాలుగా అలుపెరగని ప్రజా పోరాటంలో కాంగ్రెస్ పార్టీకి గాంధీ ఫ్యామిలీకి విధేయులుగా ఉంటూ రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితులుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ పిసిసి మాజీ అధ్యక్షుడిగా అదేవిధంగా మాజీ మంత్రిగా గతంలో మూడు పర్యాయములు రాజ్యసభ సభ్యులుగా ఉండి కాంగ్రెస్ పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి ఒక పెద్దన్నలాగా సేవ చేసినటువంటి వి.హనుమంతరావు కి బీసీ నాయకుడికి రాజ్యసభ ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఉంది గత ఎన్నికల్లో ఎక్కడ సీట్ కేటాయించకపోయిన గత ఎన్నికల్లో ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకపోయినా పార్టీ తరఫునుంచి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ఆయన పార్టీ గెలుపులో ముఖ్య భూమికి పోషించిందనేటటువంటి విషయం మనకు అందరికి తెలిసిందే కావున ఇలాంటి సీనియర్ నాయకులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ వారికి రాజ్యసభను కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోంది రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ పార్టీ కూడా రాహుల్ గాంధీ సోనియా గాంధీ పార్టీకి విధేయులు అయి ఉన్న వారిని ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అందులో ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ బీసీల కోసం అనేక వాగ్దానాలు చేసినప్పటికీ అవన్నీ కూడా తెలిపోయే వాగ్దానాలుగా ఉన్నాయి వాటిని విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ మీద ఒక మచ్చలాగా ఏర్పడే అవకాశం ఉంది గతంలో పోల్చుకుంటే ఉదయపూర్ డిక్లరేషన్ కానివ్వండి బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి బీసీ నాయకుడిగా ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉండేటటువంటి తెలుగు రాష్ట్రాలకు సుపరిచితమైనటువంటి వ్యక్తి (వీహెచ్) వి.హనుమంతరావు కి రాజ్యసభను కేటాయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్త శుద్ధిని చాటుకోవాలని చెప్పి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ పిల్లె, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు సట్టు నాగయ్య రాష్ట నాయకుల శివరామకృష్ణ, గునగంటి వెంకన్న గౌడ్ , వద్దెబోయిన సతీష్ తదితరులు పాల్గోన్నారు.

## ఇంటి స్థలాలపై ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందజేసిన సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్



**పినపాక /తరంగాలు**

పినపాక మండలంలో విస్తృత పర్యటన చేస్తున్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారికి పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ఇంటి స్థలాలు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ (64/2022) రిజిస్ట్రేషన్ కలిగిన ఏకైక ప్రెస్ క్లబ్ గా గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో సఫలీకృతమైందని అన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం పినపాక తహసిల్దార్ తో మాట్లాడి పాత్రికేయుల ఇంటి స్థలాల సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, ఉపాధ్యక్షులు యోగి, ట్రెజరర్ యాకన్నా, గౌరవ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, సీనియర్ రిపోర్టర్లు గోడిశాల చంద్రం, దొడ్డ శ్రీనివాసరావు, గుమాస్ లక్ష్మణ్, గుమాసు వెంకటేశ్వర్లు, గుండు నరసింహమూర్తి, గుమాసు శంకర్, కొంపెల్లి నాగేష్, బోడ లక్ష్మణ్, కన్నె రమేష్, దిలీప్, రియాజ్, కొంపెల్లి మల్లేష్, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వసంతాల అవతరణ దినోత్సవ వేడుకలు.




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసు దగ్గర ఎం ఎస్ పి మిర్యాలగూడ నియోజక వర్గ ఇంచార్జి మచ్చ ఏడుకొండలు మాదిగ ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి సంద్ర నాగరాజు మాదిగల ఆద్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం మరియు మాన్య మంద కృష్ణ మాదిగ 60 వ జన్మదిన వేడుకలు కేకు కోసి ఘనం గా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జన యేత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎండీ మునిర్, ఎంసిపీఐ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగలు పాల్గొని మాదిగ దండోరా కేవలం మాదిగల ఆవిర్భవించినప్పటికీ సమాజం లోని సబ్బండ వర్ణాల ప్రజల కోసం, వృద్ధులు,వితంతులు, వికలాంగుల హక్కుల కోసం మరియు గుండె జబ్బుల పిల్లల కోసం పోరాటం చేసి ఆరోగ్య శ్రీ పథకం సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ కే దక్కుతుందని అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్సీ మొర్చ రాష్ట్ర కార్యదర్శి రమేష్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఉబ్బపల్లి రాజశేఖర్, బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు పోతుగంటి కాశి, చింత మధు, సాల్మన్, సురేందర్, హైమద్ , ఇరుగు ఎల్లయ్య , కాలకొండ హరీష్, మోహన్ , మచ్చ మధు, దైద రవి, విజయ్ , మిర్యాలగూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు. దైద శ్రీనివాస్ , ఉబ్బపల్లి భాస్కర్ , పోలేపాక సురేందర్. ఎస్.కె రూహిద్, ఏ. సందీప్ కుమార్ వి. రాజు, వి రాజ్ కుమార్, వి నాగేందర్, దైదా .శ్రీకాంత్, కేసరపు శంకర్, దైద శ్రీకాంత్, డిశరత్, డి.రాజీవ్. బి. సైదులు. వి పవన్. పరంగి.వెంకట్, చిలుముల.కొండలు.ఈట.గిరి, దైద విజయ్, దైద రవి, మాదిగ పీపుల్ సొసైటీ జనరల్ సెక్రటరీ. గూడపూరి విజయ్, దైదా సంజయ్ కుమార్.సురేష్, రేపూరి ప్రతాప్. కోట్ల ఆంజనేయులు,

## తాజా మాజీ జడ్పీటీసీని వికలాంగుల పోరాట సమితి జిల్లా సభ్యుడి సన్మానం



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తాని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కోర్ కమిటీ సభ్యులు లోడి ధనంజయ గౌడ్ ఆదివారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**–మాదిగ అమరుల త్యాగం మరువలేనిది.**
**–తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ**



**తరంగాలు ప్రతినిధి /హైదరాబాద్:**

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మోడీ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు.ఆదివారం హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం మాదిగలు,మాదిగ ఉపకులాల ప్రజలు పోరాటం చేస్తుంటే కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికల ముందు మాదిగల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు .30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో తెల్లబండ్ల రవి, నడిమిట్టి దామోదర్, ములుగు మహేష్, దర్శనాల భారతి, సిర్ర నాగేశ్వరరావు, మీరా సాహెబ్, పెద్దడా ప్రకాష్ రావు, ప్రభాకర్ వంటి అమరులు అమరత్వం పొందారని వారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ అమల య్యేంతవరకు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పోరాటం చేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శులు చుక్క అశోక్, దుబ్బ నాగేష్, పెద్దింటి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి మహంకాళి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమయ్య, చింత ప్రవీణ్ ,బొల్లె రాజన్న, జయరాజ్, కనుకు రవి ,లక్ష్మణ్, జానీ, సుధాకర్, వేర్పుల మహేష్, బిక్షం, నాగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు లేకుండా దేశం లేదు

**–బీజేపీకి 370 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేది**
**–ఇండియా కూటమితో రాజ్యాంగాన్ని రక్షించుకోగలిగాం**
**–బలహీనుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే**
**–ఎర్రబోయిన లింగయ్య సీపీఐ(ఎం)పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

(ఆదివారం)కమ్యూనిస్టులు లేకుండా దేశం లేదు,కష్టాలు, కన్నీళ్లున్నంత కాలం ఎర్రజెండా ఎక్కడికీ పోదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సింగిల్ పార్టీగా బీజేపీకి 370 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేదని తెలిపారు. కాంగ్రెస్‌తో సహా లౌకిక, ప్రజాస్వామ్యశక్తులతో ఏర్పడిన ఇండియా కూటమి బీజేపీని నిలువరించి రాజ్యాంగాన్ని రక్షించుకోగలిగిందన్నారు. ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ఎర్రబోయిన లింగయ్య స్మారక కొత్తగూడెం గ్రామశాఖ సీపీఐ(ఎం) కార్యాలయ భవన ప్రారంభోత్సవ సభలో తమ్మినేని ప్రసంగించారు. అంతకుముందు గ్రామంలోని 13, 14 డివిజన్‌లలోనిర్వహించిన ర్యాలీలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. స్థానికంగా మూడు చోట్ల ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాలను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం నాయకులు ఎర్రబోయిన గోవింద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో తమ్మినేని ప్రసంగించారు.దేశానికి కమ్యూనిస్టు సిద్ధాంతం అవసరం,మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు కమ్యూనిస్టు ఉద్యమం ప్రజల్లోకి ఎంత చొచ్చుకుపోతే అంతమంచిదని తమ్మినేని అన్నారు. ఓట్లు, సీట్ల సంఖ్య ఎలా ఉన్నా కమ్యూనిస్టులు లేకుండా దేశం బతికి బట్టకట్టలేదన్నారు. భూమి పంచాలి...కూలీ పెంచాలి...ఎస్సీ, ఎస్టీలు, స్త్రీలకు హక్కులు కల్పించాలని పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు. ఎర్రబోయిన లింగయ్య వంటి ఆదర్శ కమ్యూనిస్టు పేరు ఈ భవనానికి పెట్టడం గర్వకారణమన్నారు.బీజేపీకి బానిసలుగా రాజ్యాంగ సంస్థలుకాగ్, సీబీఐ, ఎలక్షన్ కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను బీజేపీ బానిసలుగా మార్చుకుందన్నారు. మొన్నటి ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన సీట్లు వచ్చి ఉంటే లౌకిక, ప్రజాస్వామ్య, కులమతాలకు అతీతంగా అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని మార్చేదని తెలిపారు. ఇండియా కూటమి దీనికి అడ్డుకట్ట వేసిందన్నారు.ఇదీ ప్రజాస్వామ్యశక్తుల విజయంగా అభివర్ణించారు. ప్రజల బతుకులు మారాలంటే విద్యా, వైద్యం, భూమి, ఉద్యోగ, ఉపాధి అందరికీ లభించాలన్నారు. కుల,మత తేడా లేకుండా అందరూ సమానంగా జీవించేలా చూడటమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారన్నారు. లింగయ్య మనసంత శుద్ధంగా ఆఫీస్ ఉందని కితాబు ఇచ్చారు. పార్టీ ఆఫీస్‌ను ఉపయోగించుకొని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని కాంక్షించారు.రైతాంగ ఉద్యమం బలంగా ఉన్న చోట బీజేపీ ఓటమి: నున్నారైతాంగ ఉద్యమం ఎక్కడ బలంగా ఉందో అక్కడ బీజేపీ ఓటమి చెందిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బీజేపీ పీడ వదలకపోతే దేశానికి భవిష్యత్తు లేదన్నారు. లింగయ్య స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఇదో పార్టీ కార్యాలయంలాగా కాకుండా ఊరంతా పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఎర్రజెండాను కప్పుకుని పోయినవాళ్లే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, భూక్యా వీరభద్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాస్, ఎస్కే మీరాసాహెబ్, తుమ్మా విష్ణు, తుషాకుల లింగయ్య, ఎస్.నవీన్‌రెడ్డి, బత్తిని ఉపేందర్, బోడపట్ల సుదర్శన్, కొమ్ము శ్రీను, భూక్యా శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు పగడాల మల్లేశ్, కార్పొరేటర్లు చామకూరి వెంకన్న, కూరాకుల వలరాజు, వీవీ పాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబు, రైతుసంఘం నాయకులు ఉమ్మినేని కోటయ్య, కాంగ్రెస్ నాయకులు చేతుల నాగేశ్వరరావు, బమ్మిశెట్టి సత్యం, బీఆర్ఎస్ నాయకులు ఎం.కోటయ్య, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మొద్దినబోయిన మంగయ్య, మొర్రిమేకల అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భోజండ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి

**-ప్రభాకర్ మృతి కుటుంబానికి తీరని లోటు డిప్యూటీ సీఎం బట్టి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా** చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన రైతు భోజండ్ల ప్రభాకర్ ఆత్మహత్య చేసుకోవడం అత్యంత దురదృష్టకరమని, కుటుంబానికి తీరని లోటనితన భూమి చెరువు శిఖంలోని భూమిలో వేసిన మెరకను తొలగించారని మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు వీడియో ద్వారా తెలిసిందనీఈ విషయంపై ఇప్పుడే మృతుడి తండ్రి తోను, భార్యతోను, ఇతర కుటింబ సభ్యులతోనూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడారు.జరిగిన సంఘటన చాలా బాధాకరమని, ప్రాణం చాలా విలువైనదనీ, మనం పుట్టింది బతకడానికే కానీ చావడానికి కాదనీ అన్నారు. ఎంత పెద్ద సమస్య ఉన్న ఎక్కడో ఒకచోట పరిష్కార మార్గం చూసుకొని బతికేందుకు ప్రయత్నం చేయాలి. ఎవరు కూడా ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.ప్రభాకర్ ను ఆత్మహత్యకు పాల్పడడానికి కారణమైన వ్యక్తులు ఎవరైనా సరే, ఎంత పెద్ద వారైనా సరే నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇక్కడ ఉన్న వారంతా నా వారే.జరిగిన పొరపాటుకు కారణం ఎవరైనా సరే ఎవరిని ఉపేక్షించేది లేదు ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు.మృతుడు ప్రభాకర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తాం. ఆ భూమికి సంబంధించి శాశ్వతమైన పరిష్కారం లభించేలా చేయాలని సంబంధిత అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేశారు.పిల్లలు చదువుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పిల్లలు బాగా చదువుకొని గొప్పగా వృద్ధిలోకి రావాలని నేను ఆకాంక్షిస్తునానన్నారు. మరి కొన్ని సమస్యల గురించి ఆ కుటుంబ సభ్యులు నాకు ఒక పిటిషన్ ఇచ్చారు దానిని పూర్తిగా పరిశీలించి వారికి 100% న్యాయం చేస్తామన్నారు.

# ఆర్టిఐ మాజీ కమిషనర్ శంకర్ నాయక్ పై దుష్ప్రచారం తగదు

**-తెలంగాణ ఉద్యమకారుడు శంకర్ నాయక్**
**-శంకర్ నాయక్ ఎదుగుదలను ఓర్వలేక సంబంధంలేని రైతుల ముసుగులో అసత్య ఆరోపణలు**
**-విలేకరుల సమావేశంలో దళిత,గిరిజన జేఏసీ నేతలు గుగులోత్ సురేష్ నాయక్, మట్టి ప్రసాద్,మట్టె గురుమూర్తి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం మొదటి గిరిజన ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ గూగులోత్ శంకర్ నాయక్ పై కొందరు అనుచిత వాక్యాలతో ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని దళిత, గిరిజన సంఘాల జేఏసీ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, మట్టి ప్రసాద్, మట్టె గురుమూర్తి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన గూగులోత్ శంకర్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యాసం చేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలోని అత్యున్నత పదవి అయిన ఆర్టిఐ కమిషనర్ గా ఎదిగారని అన్నారు. అలాంటి శంకర్ నాయక్ అనుచిత వాక్యాలు చేస్తూ తన వ్యక్తిత్వాన్ని దిగజారే విధంగా కొంతమంది దుండగులు ఆరోపణలు చేస్తున్నారని, అందులో వాస్తవం లేదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కారేపల్లి సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకులు మాజీ ఎంపీటీసీ గద్దం వెంకన్న, బోడ రవి, మెకానిక్ పచ్చిపాల వెంకట్ వారి స్వలాభం కోసం రైతులను ఉసిగలిపి శంకర్ నాయక్ పై అనుచిత వాక్యాలు చేయిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా శంకర్ నాయక్ ని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేశారని విమర్శించారు. భవిష్యత్తులో శంకర్ నాయక్ వారి కుటుంబ సభ్యులకు ఏమి జరిగినా ఈ ముఠా సభ్యులే బాధ్యత వహించాలన్నారు.ఈ సందర్భంగా సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి వెంకన్న మాట్లాడుతూ... శంకర్ నాయక్ పేరు మీద ఎటువంటి భూ పత్రాలు లేవని అన్నారు. వారి కుటుంబ సభ్యులు భూములను కొనుగోలు చేసి నిబంధనల ప్రకారం బ్యాంకు ద్వారా డీడీ కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. న్యాయపరంగా రిజిస్ట్రేషన్ తర్వాత ఆ భూమిలో పామాయిల్ మొక్కలు నాటారు. గిరి వికాస్ పథకం కింద బోర్లు కూడా వేయించుకున్నారన్నారు. అమ్మిన రైతులే పొలం చుట్టూ హద్దులు కూడా పెట్టారన్నారు. హద్దులు పెట్టిన సంవత్సరం తర్వాత పచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి దౌర్జన్యంగా భూమి మీదకు వచ్చి పామాయిల్ చెట్లను పీకడం, రోడ్డు తవ్వి పొలానికి బాట లేకుండా చేయడం, అడ్డు పడడం ఇలా ఎన్నో సంఘటనలు చేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఇదే తరహాలో కావాలనే హైడ్రామాకు తెరతీసి పురుగుమందు తాగినట్టు నటించి శంకర్ నాయక్ ని పనిగట్టుకొని కించపరుస్తున్నారని విమర్శించారు. శంకర్ నాయక్ నుండి ఆర్థికంగా స్వలాభం పొందాలనీ పచ్చిపాల భద్రయ్య ఆశిస్తున్నారన్నారు. పచ్చిపాల భద్రయ్య అనే వ్యక్తి పచ్చిపాల రాములుగా మరొక ఆధార్ కార్డు సృష్టించుకొని సింగరేణిలో ఉద్యోగం చేస్తూ, భద్రయ్యగా ప్రభుత్వ ఫలాలను పొందుతున్నాడని ఆరోపించారు. శంకర్ నాయక్ కు ఏ సంబంధం లేకుండానే భూ తగాదాల్లోకి లాగి అసత్య ప్రచారం చేస్తున్న వారిపై పరువునష్టం దావా వేసి న్యాయపరంగా పోరాడతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా గిరిజన నాయకులు వెంకన్న, త్రిపాఠి, కృష్ణ, సురేష్, నరేష్, లక్ష్మణ్, బద్రు, చరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ నిచ్చేది రక్తదానం మాత్రమే..





**-ఎస్ఐ రాజేందర్**

**-రక్తదానానికి విశేష స్పందన.**
**-రక్తం దానం చేసిన 40 మంది రక్త దాతలు.**
**-మెగా రక్తదాన శిబిరం విజయవంతం**

**పినపాక /తరంగాలు కరకగూడెం జూలై 07:** పోలీస్ శాఖ కరకగూడెం -బట్టుపల్లి గ్రామం మరియు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు ,తల సేమియా, సికేల్ సెల్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం బట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ రాజేందర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఏ.రాజేందర్ మాట్లాడుతూ. ఈ సమాజంలో తల సేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సరియైన సమయంలో రక్తం దొరకక ఇబ్బంది పడుతున్న సమయంలో మీరందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి అండగా నిలిచారు అని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ నిచ్చే ఏకైక గొప్ప దానం రక్తదానం అని అన్నారు.రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుకు కృషి చేసి, విజయవంతం చేసినందుకు యగ్గడి.భాస్కర్ , ఇల్లందుల సురేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ మారుమల ప్రాంతంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనయం అని అన్నారు.రక్తదాన శిబిరం నిర్వాహకులు యగ్గడి .భాస్కర్ ,ఇల్లందుల.సురేష్,కొప్పుల.మురళి మాట్లాడుతూ, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, పత్రికా మిత్రులు, యువకులు, ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని వారన్నారు. అడగగానే స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి రక్తాదాతకు కృత్జ్ఞతలు తెలియజేశారు.ఈ శిబిరంలో 40 మంది రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అని తెలిపారు.

# రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**-మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి**



**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి** రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు,రేవంత్ రెడ్డి ల మీటింగ్ రెండు రాష్ట్రాలకు మంచి పరిణామం అని, రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బతినకుండా చర్యలు ఉండాలని మాజీ శాసనసభ్యులు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ముఖ్యంగా కృష్ణా గోదావరి జలాల విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన విద్యుత్ బకాయిలను, ఉద్యోగుల బదిలీలు, ఏపీలో కలిసిన గ్రామాలపై చర్చ చేసి మంచి నిర్ణయం తీసుకోవాలని,ప్రధాన రహదారుల విస్తరణ, నదులపై బ్రిడ్జిలు, రెండు రాష్ట్రాల ఆస్తి పంపకాలలో రాష్ట్ర ప్రయోజనాలకు భంగం లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి విభజన హామీలను అమలు చేయించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా సాధించడంలో, రాష్ట్రాలకు ఇచ్చిన హామీల అమలు కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలని, రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనానికి సీఎం ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాలని, రాష్ట్రాల మధ్య తగువు లు పెట్టే పద్ధతి కాకుండా ఉన్నటువంటి తగువు లు తీర్చే పద్ధతుల్లో కేంద్రం వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో లిసిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్ రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, నిడమనూరు మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, ఖమ్మంపాటి శంకర్, గోవర్ధనమ్మ, శంకరయ్య, రవి నాయక్, దోరేపల్లి మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు

# గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాషుక్ రబ్బాని దర్గా పీఠాధిపతులు నవీద్ బాబా





**వరంగల్ టౌన్ తరంగాలు** వరంగల్ ఎల్బీనగర్ లో నూతనంగా గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కరీమాబాద్ దర్గా మషుక్ రబ్బాని పీఠాధిపతులు నవీద్ బాబా చేతులు మీదుగా ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం ఎండి మశుక్ ఆధ్వర్యంలో జరిగింది ఇందులో నవీన్ బాబా సాహబ్, ఎండి అఫ్జల్, మౌలానా హిసంముద్దీన్ కి మాషుక్ శాలువా కప్పి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సురేష్ జోషి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అయూబ్, ఉమ్మడి వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా, మైనార్టీ నాయకులు సయ్యద్ అక్రమ్, ఆసిఫ్ అలీ, చుంచు కృష్ణ, ఎండి జంమీల్,మహేందర్ సింగ్, సంగ్రామ్ సింగ్, ముజాహిద్ ఖాన్, సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

# వరి పంటకు గడ్డి మందు కొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు.

**-మూడు ఎకరాల పంట నష్టం**



**పినపాక/తరంగాలు** కౌలు రైతు సాగు చేసుకుంటున్నా వరి పంటకు గడ్డి మందు కొట్టడంతో మూడు ఎకరాలకు పంట నష్టం జరిగింది. వివరాల్లోకి వెళితే పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ ఉప్పాక గ్రామంలో కౌలు రైతు గోసంగి రవీందర్ ఐదు ఎకరాలు వరి సాగు చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మూడు ఎకరాలకు గడ్డి మందులు కొట్టారు. దీంతో మూడు ఎకరాలు పంట పూర్తిగా ఎండిపోయాయి. సుమారు 50 వేల నష్టం జరిగిందని రైతు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విషయమై రైతు ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.





తరంగాలు/ కన్నాయిగూడెం

బుట్టాయిగూడెం గ్రామ ప్రజలు పోచమ్మ బోనాల పండగ ఘనంగా జరుపుకున్నారు

## విధుల నుండి రిలీవ్ అయిన ఎస్సైకి మరియు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి సన్మానించిన కాంగ్రెసు నాయకులు



తరంగాలు, ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసినటువంటి ఎస్సై పాండుకి శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం రోజు వరకు విధులు నిర్వహించిన తేజం రెడ్డికి వీడ్కోలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగాపల్లి మహేందర్, ఉపసర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లిమినేటి జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు పైళ మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ పైళ విఠల్ రెడ్డి,సామా ఇంద్ర రెడ్డి

# ఎమ్మెల్యే బీర్ల ఐలన్నకి మంత్రి పదవి ఇవ్వాలి

**-తాజా మాజీ వార్డు మెంబర్ కానుకుంట్ల యాదగిరి**



తరంగాలు ,ఆలేరు. ఆర్సీ :

అధికారం లేకపోయినా ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రం నెలకొన్న ఆలేరు నియోజక వర్గంలో 50 వేల మెజారిటీ ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బీసీ సామాజిక వర్గ శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకి అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ,సీఎం రేవంత్ రెడ్డి , పెద్దలు మల్లు భట్టి విక్రమార్క , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి దయచేసి ఆలోచన చేసి మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మకూరు(ఎం)గ్రామ పంచాయతీ 9వ తాజా మాజీ మెంబర్ కానుకుంట్ల యాదగిరి కోరుతున్నాననీ అన్నారు.ద

# రజక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-మండలానికో అధునాతన ధోభీఘాట్లను నిర్మించాలి**

**-షరతులు లేకుండా రూ.5 లక్షల ఋణం మంజూరు చేయాలి**

**-తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక**



తరంగాలు ప్రతినిధి/వికారాబాద్ :

వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా సంయుక్త కార్యదర్శి సిహెచ్ వెంకటయ్య , దౌల్తాబాద్ అధ్యక్షులు సి.వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.అశోక్, తెలంగాణ ఉద్యమ కారులు సి.శ్రీనివాస్ , అంబేద్కర్ యువజన సంఘం అన్నారం సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వలసల జిల్లా ఉమ్మడి పాలమూరు జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా రజక వృత్తి చేసుకొని జీవించే వృత్తిదారులకు అధునాతన ధోభీయంత్రాలను ఏర్పాటు చేసి వృత్తిదారుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు బ్యాంకుల ద్వారా రూ.5 లక్షల వరకు ఎలాంటి షరతులు లేకుండా ఋణాలు ఇచ్చి జీవనోపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా సంయుక్త కార్యదర్శి సి. వెంకటయ్య మాట్లాడుతూ దౌల్తాబాద్ మండలం జిల్లాలో చాలా వెనుకబడిన మండలం ఉపాధి అవకాశాలు లేక అనేక ఇబ్బందులకు గురైతున్నారు కావున ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొడంగల్ మండల ఇంచార్జ్ సి.మోహన్ ,సి.మొగులయ్య,సి.రాములు,సి.బీమప్ప, శేఖర్, లక్ష్మప్ప,ఆనందమ్మ,కాశమ్మ,రాములమ్మ,మాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తరంగాలు /సంగెం

మండలంలోని మొండ్రాయి గ్రామంలోఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు పరికి యాకయ్య మాదిగ ఆధ్వర్యంలో 30వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతల రమేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ 30వ ఎమ్మార్పీఎస్, ఆవిర్భవ దినోత్సవం తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల, ఆశాజ్యోతి, వికలాంగుల, ఆత్మబంధు, వృద్ధుల, వితంతువుల,పెద్దకొడుకు,పేదల పెన్నిధి, అణగారిన కులాల ఉద్యమ రథసారథి మందకృష్ణమాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను స్మరించుకుందాం మాదిగ జాతి విముక్తికై పునరంకితమవుదాం మాదిగ దండోరా మన పునాది.!మాదిగ దండోరా మన ప్రగతి.!! మాదిగ దండోరా మన విముక్తి.!!!మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకం ఎమ్మార్పీఎస్, జెండా 30 ఏండ్ల ఉద్యమ చరిత్రను సమగ్రంగా సమాజానికి,మాదిగ జాతికి మాదిగ దండోరా చేసిన సేవలను గుర్తు చేద్దాం.!! 30 ఏండ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఇంత దృఢంగా ప్రజల్లో



నిలబడడానికి మందకృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే ప్రధాన కారణం మాదిగజాతి పట్ల సమాజం పట్ల మరింత బాధ్యత యుతమైన పాత్రను ఎమ్మార్పీఎస్ పోషిస్తుంది.ఇంకా భవిష్యత్తులోమందకృష్ణమాదిగ పీడిత, కులాల ప్రజల వైపే నిలబడతాడు. ఎమ్మార్పీఎస్, ఉద్యమం ఎప్పుడు సత్యం, కోసం ధర్మం, కోసం న్యాయం, కోసం నిలబడతాం దోపిడీ, అన్యాయానికి, వివక్షతకు, దౌర్జన్యాలకు, వ్యతిరేకంగా, నిరంతరం, పోరాడుతాం పేదరికం, కుల వివక్షత, అసమానతలు, లేని నూతన సమ సమాజ స్థాపన మా ఆశయం ఆశయాలు సాధన దిశగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రజ సేవకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది. ఎస్సి,వర్గీకరణ సాధించడం మాదిగ జాతి కర్తవ్యం. సామాజిక న్యాయమే మాదిగ జాతి గమ్యస్థానం..రాజ్యాంగం సాధించడమే మాదిగ జాతి అంతిమ లక్ష్యం.ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామ ప్రముఖులు మాజీ సర్పంచ్ కుమారుడు గూడ రాజేందర్.గౌడ సంఘం కుల పెద్దమనిషి పోశాల సాంబయ్య. ఎక్స్ ఎంపీటీసీ కొనుకటి రాణి మొగిలి. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పరికి యాకయ్య .హై స్కూల్ చైర్మన్ అనుముల శ్రీలత యుగేందర్. ఎస్సీ సెల్ అధ్యక్షులు చాతల బాబు. కో ఆప్షన్ సభ్యులు దామెరుపుల స్వామి. ఎస్సీ కాలనీ కుల పెద్దమనిషి పరికి స్వామి.మాజీ వార్డ్ మెంబర్లు గూడ విజయ్ కుమార్.వేల్పుల సదానందం పరికి ఏలియా పరికి మోహన్ వేల్పుల కుమార స్వామి పరికి రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ఎస్ ఐ ఆత్మహత్య పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**-పోలీసు శాఖలో కులవివక్షపై జిల్లా అధికార యంత్రాంగం స్పందించాలి**

**-ఎస్ ఐ కుటుంబానికి న్యాయం చేయాలి**

**- కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిమంద సంపత్**

తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై అధికార యంత్రాంగం స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కెవిపి పిఎస్ డిమాండ్ చేశారు ఆదివారం దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యపై కెవిపిఎస్ జిల్లా కార్యాల యం రామ్ నగర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా



ఉపాధ్యక్షులు దూడ పాక రాజేందర్ అధ్యక్ష తన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసి కుల వివక్ష వేధింపులను వివరించాడని పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళిత ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు సీఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుళ్లు కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలన్నారు పోలీసు శాఖలో జరుగుతున్న కుల వివక్ష వేధింపులపై ప్రక్షాళన చేపట్టాలని డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసుల శాఖలో ఈ వివక్ష కొనసాగితే గ్రామ సీమల్లో సాధారణ దళితుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో రోజురోజుకీ దళితుల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిస్ జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్ కనకం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ టిడిపి నేతలు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి రేగు బాలనర్సయ్య నాయకత్వంలో హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ బావన్ లో ఆదివారం రోజు తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ శ్రేణులు.

# అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

తుర్క యాంజాల్ తరంగాలు

రంగారెడ్డి జిల్లా , తుర్క యాంజాల్ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంజాపూర్ లో నూతన శ్రీ భవాని కలెక్షన్ (క్లాత్) షోరూంని ప్రారంభించారు . కమ్మ గూడా 19వ వార్డు లో ఈస్ట్ సూరజ్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం. ఇహా లగ్జరీ అపార్ట్మెంట్ బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్



మల్ రెడ్డి రామ్ రెడ్డి , T SAT CEO బోధన పల్లి వేణుగోపాల్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత, స్థానిక కౌన్సిలర్ నారని కవిత శేఖర్, మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ , కౌన్సిలర్లు కోషిక ఐలయ్య,బొక్క రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకుర్మ శివకుమార్, గుండ్ల పల్లి ధనరాజ్ గౌడ్,కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి,సామ భీమ్ రెడ్డి, పూజారి శంకర్ గౌడ్, వంగేటి గోపాల్ రెడ్డి, గుండా ధన్ రాజ్, పన్నాల మధు సుదన్ రెడ్డి, ఒర్సు శ్రీనివాస్ , పార్టీ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లు నూతన ఎస్సై గా వెంకటేష్




ఆమనగల్లు తరంగాలు

ఆమనగల్లు నూతన ఎస్సై గా వెంకటేష్ ను నియమిస్తూ సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. 10 రోజుల క్రితమే ఆమనగల్ ఎస్సై గా నియమితులైన శ్రీనివాసులును రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పీఎస్ కు బదిలీ చేసి, ఆయన స్థానంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పీఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకటేష్ ను ఆమనగల్లు ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నేడు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయాల్లో వైయస్ ఆర్ జయంతి వేడుకలు

**-వేడుకల్లో పాల్గొననున్న ఎంపీ రఘురాం రెడ్డి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఖమ్మం, కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ క్యాంప్ కార్యాలయల ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## ఏపి ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి తుమ్మల

**-రెండు రాష్ట్రాలకు మేలు చేకూర్చే జాతీయ రహదారులు జలవనరులు రైల్వే లైన్ ల పై చర్చ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో తెలంగాణ వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరావు మర్యాద పూర్వక కలిసి పలు అంశాలపై చర్చించారు. పట్టిసీమ నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు, అక్కడ నుంచి పులిచింతల నాగార్జున సాగర్ కు గోదావరి జలాలు తరలింపు భవిష్యత్ లో కీలక అంశాలపై చర్చించారు.పట్టిసీమ టూ పులిచింతల లింక్ తో శ్రీశైలం నీళ్ళు రాయలసీమ సాగు నీటి కష్టాలు తీరుతాయి...తెలంగాణ కు మేలు జరుగుతుంది.సత్తుపల్లి టూ కోవూరు రైల్వే లైన్...పెనుబల్లి టూ కొండపల్లి రైల్వే లైన్ పనులు పూర్తయితే ఇరు రాష్ట్రాలకు ఎంతో ప్రయోజనకరమని తుమ్మల సూచన చేశారు.రైల్వే లైన్ తో బొగ్గ రవాణా పుణ్య క్షేత్రాలు సందర్శించే భక్తులకు ప్రయోజనకరంగా ఉంటుందని,కొత్తగూడెం టూ పెనుబల్లి రైల్వే లైన్ పూర్తయింది.ఏపి లో రైల్వే పై దృష్టి పెట్టాలని తుమ్మల అన్నారు.ఇరు రాష్ట్రాలు అన్నదమ్ముళ్లా విడిపోయినా అభివృద్ధిలో కలసి సాగాలని ఇరువురి మధ్య చర్చలు జరిగాయి.జల వివాదాలు లేకుండా రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో సాగేందుకు మీ అనుభవం ఎంతో దోహద పడుతుందన్నారు.భద్రాచలం ఐదు గ్రామాల విలీనం ఆవశ్యకత పై చంద్రబాబు కు వివరించిన తుమ్మల తెలుగు రాష్ట్రాలు తల ఎత్తుకుని ఉండేలా అభివృద్ధి చెందాలని,చంద్రబాబు తో ఆశాభావం వ్యక్తం చేశారు మంత్రి తుమ్మల.చంద్రబాబు నాయుడు తో ఎంతో ఆప్యాయత భేటీ సాగింది.

## అరాచకాలు ఆత్మహత్యానికి కారణమైన జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

**-మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య .**
**-ప్రభుత్వం వారి కుటుంబనికి కోటి రూపాయలు ఎక్సగ్రెసియా ప్రకటించాలి.**



తరంగాలు /హైదరాబాద్ సిటీ

కుటుంబం లో ఒక్కరికి ఆత్మహత్య చేసుకున్న దళిత SI శ్రీరాములు శ్రీనివాస్ దళిత అధికారులకు పోస్టింగ్ లు ఇవ్వరు, ఇచ్చిన చోట ఇలాంటి వేధింపులు జరుగుతున్నాయి తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ జూన్ 30న మహబూబాబాద్ లో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యత్నం చేసుకోగా యశోద ఆసుపత్రిలో రాత్రి 12:30 కు మృతి చెందడం జరిగింది ఈ మృతికి కారకులైన అగ్రకుల అహంకారి CI జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు సుభాని శేఖర్ శివనాగరాజ్ కారణమని తన భార్య ఫిర్యాదు మేరకు SC ST అట్రాసిటీ కేసు నమోదు చేసిన డిపార్ట్మెంట్ వాళ్ళు వీళ్ళపై కఠిన చర్య తీసుకోవాలి అన్ని మాల మహానాడు డిమాండ్ చేస్తునిది కారణం ఏదైనా ఒక అవినీతి ముందు నిజాయితీ ఓడిపోయింది తన కన్న తల్లిదండ్రులును కట్టుకున్న భార్యను వదిలి, ఇద్దరు పసిబిడ్డలను తండ్రి లేని వాళ్ళ ను చేసి,ఎవరిని ఎదిరించే పరిస్థితి లేక ఆత్మహ్యతే శరణ్యం అనుకోని అన్ని వదిలి వెళ్లిపోయారు.తన కన్న తల్లిదండ్రులకు కట్టుకున్న భార్యకు వాళ్ళ పిల్లలకు నాయ్యం జరగలి.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నే శ్రీధర్ రావు, మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్లు బూర్గుల వెంకటేశ్వర్లు, గోపాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ జితేందర్ రెడ్డి పై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

**-సమగ్ర విచారణ జరిపి సీఐని పదవి నుండి తొలగించాలి**
**-పోలీసు శాఖలో కుల వివక్షత సిగ్గుచేటు**
**-ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి దోషులందరినీ కఠినంగా శిక్షించాలి**
**-డిబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్**
**-డిబీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు నిరసనగా ధర్నా**
**-దోషులందరిపై చర్య తీసుకోవాలి లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుడతామన్న ప్రముఖ న్యాయవాది కలకోటి మహేందం**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకుడైన సీఐ జితేందర్ రెడ్డి,కానిస్టేబుల్ల పై హత్యా నేరం నేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ లోని అంబేద్కర్ సర్కిల్లో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాసులు ఆత్మహత్యకు నిరసనగా ధర్నా చేశారు. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు వాహనాలు స్తంభించి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. అనంతరం చుంచు రాజేందర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పోలీసు శాఖలో కుల వివక్షత సిగ్గుచేటని విమర్శించారు. ప్రముఖ న్యాయవాది, అసైన్డ్ భూమి సమితి(ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్ మాట్లాడుతూ కేసును పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులైన అందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దళిత, సామాజిక, కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు మంద నవీన్, వేల్పుగొండ నర్సింగరావు,మోరే ఐలయ్య,సిలువేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## సి ఐ ,జీతేంద్రారెడ్డి, కానిస్టేబుల ను అరెస్ట్ చేసి సస్పెండ్ చెయ్యాలి

**-మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీనివాస్ కు కొవ్వొత్తులతో నివాళ్ళు,**
**-మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన.**




తరంగాలు /ఖమ్మం టౌన్

జులై 7 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ మాల ఉద్యోగుల సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల మహానాడు గౌరవ సలహాదారులు గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ మాల ఉద్యోగస్తుల పై వేధింపులు జరుగుతున్నట్లు వివిధ శాఖల నుంచి వచ్చిన ప్రతినిధులు తెలియజేశారు నిన్న పెద్ద తండా నర్సింగ్ కాలేజీలో నర్సింగ్ సిబ్బందిపై ప్రిన్సిపాల్ వేధింపులు, రెవిన్యూ డిపార్ట్మెంట్లో చిన్న స్థాయి ఉద్యోగస్తులను పై స్థాయి అధికారులు చులకనగా మాట్లాడడం పోలీస్ డిపార్ట్మెంట్లో తోటి అధికారులు వేధింపులకు అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ చనిపోవడం దురదృష్టకరం ఇలాంటి సంఘటనలో మళ్ళీ పునరావతం కాకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ రంగంలో సమయపాలన లేకుండా ఎక్కువ పని గంటలు పని చేయించుకుంటూ ఉద్యోగ భద్రత లేకుండా మాట్లాడడం ఇలాంటి సంఘటనలు వివిధ శాఖలో పనిచేస్తున్న వివిధ అంశాలను మాల మహానాడు జిల్లా కమిటీ నిశ్చితంగా పరిశీలించి చట్టపకారం చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా మాల మహానాడు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సలహాదారులు పల్లా రాజశేఖర్ లింగాల రవికుమార్, కొరివి దయానంద్ , దమళ్ళ సత్యం, జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ జమ్మి విరబాబు ఖమ్మం పట్టణ అధ్యక్ష కార్యదర్శి తురక నాగేశ్వరరావు, లక్ష్మీ నరసింహారావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పెరం మల్లయ్య, టౌన్ వైస్ ప్రెసిడెంట్ తలారి రాధాకృష్ణ, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్తులైన మేడికొండ అంతోని ముప్ప మంగయ్య దాసరి శ్రీనివాస్ గుడిపూడి కృష్ణ మెంటం శ్రీనివాసరావు కర్లపూడి వెంకట నర్స్ కోరి భాస్కర్ బ్యాంకు రామారావు గోపోజి రాజరత్నం రోడ్డ శివయ్య జానకి రాముడు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి






**-టీ. బి జాయింట్ డైరెక్టర్ రాజేశం.**
**-వర్షాకాలంతో వచ్చే సీజనల్ వ్యాధులను నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని టీ.బి జాయింట్ డైరెక్టర్ రాజేశంఅన్నారు.**

తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

ఆదివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య శాఖ అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల తో టి.బి జాయింట్ డైరెక్టర్ రాజేశం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యశాఖ అధికారులు జిల్లాలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలు, తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి జాయింట్ డైరెక్టర్ కు వివరించారు. వైద్యశాఖ అధికారులను, ఎంపీడీవోలను, పంచాయతీ సెక్రెటరీ లను వారి పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూవానకాలంలో మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు, డెంగీ, చికున్ గున్యా, టైఫాయిడ్, డయేరియా, అతిసార వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.నీరు ఎక్కువగా నిల్వ ఉన్న ప్రాంతాల్లో మలేరియా వ్యాధిని వ్యాప్తి చెందించే దోమలు పెరుగుతాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. అపరిశుభ్రత వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం లేకుండా, ప్రతి కాలువను శుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ ను తొలగించడం, బ్లీచింగ్, ఫాగింగ్ చేయడం చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించి శుభ్రం చేయడంతో వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. శుభ్రమైన ఆహారాన్ని తినాలని, ఆకు కూరలు, కూరగాయలు వండే ముందు శుభ్రంగా కడగాలని, ఉడికించిన ఆహారాన్ని తినాలని అన్నారు. ఫీవర్ సర్వే, చేయాలని వైద్య శిబిరాల నిర్వహణ చేయాలని ఆయన తెలిపారు. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణపై వాట్సాప్ సందేశాలు గ్రూపుల్లో పోస్ట్ చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు సూచించారు.డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ మాట్లాడుతూ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని,విద్యార్థులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అదేవిదంగా విద్యార్థులకు నెల కు ఒకసారి వైద్య పరీక్షలు చేయు విధంగా వైద్య శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిందిగా టీబి జాయింట్ డైరెక్టర్ రాజేశం ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్,జిల్లా మలేరియా అధికారి స్పందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, డి టి సి ఓ శ్రీనివాస్, జిల్లా అదనపు వైద్యశాఖ అధికారి సుకృత మరియు జిల్లా అధికారులు, జిల్లా వైద్య శాఖ అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన హుడా కాలనీవాసులు



**శేరిలింగంపల్లి తరంగాలు**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ వాసులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా నల్లగండ్ల హుడా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, అవసరమున్న చోట డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, 100 ఫీట్ రోడ్డు లోసెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే కాలనీ లో పర్యటిస్తానని, నల్లగండ్ల హుడా కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. హుడా కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని అధికారులకు తెలియచేసారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ మరియు కాలనీ వాసులు శ్రీకాంత్ ,కిషోర్, రాజేశ్వర్ రావు, శ్రీరామ్ ,రామ రావు మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉంటాం బస్తి/కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం





**శేరిలింగంపల్లి ై తరంగాలు**

గచ్చిబౌలి డివిజన్ నవోదయ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కాలనీలో ఉన్న పార్కులు మౌళికవసతుల అభివృద్ధిపై శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ.దుద్దిల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నేడు మనం చేసే పనులు రాబోయే తరాలకు మేలు జరిగేలా ఉండలని,నా దృష్టికి వచ్చే ప్రతి అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. గెలుపోటములకు అతీతంగా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం ఉంటుందని మరో సారి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనేపల్లి సాంబశివరావు,సురేష్,భారత్,జయద,వినయ్ కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల గురించి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు కొట్లాడుతుంది

### -ఎమ్మార్పీఎస్ నాయకులు



**జగద్గిరిగుట్ట తరంగాలు**

ప్రజలకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు సేవ చేస్తుందని ఎమ్మార్పీఎస్ నాయకులు లింగయ్య, బాబు మాదిగ, ఎర్ర యకన్న లు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఎమ్మార్పీఎస్ జెండాను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిరంజీవి ఆధ్వర్యంలో లింగయ్య, వల్లూరి బాబు మాదిగ, ఎర్ర యాకన్నలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిర్భావం దినోత్సవం ఘనంగా చేయడం జరిగింది. మాదిగ రిజర్వేషన్ పోరాటం సమితి వలన అత్యధిక మాదిగలు ఉద్యోగాస్తులుగా మారినారని, విద్య వ్యవస్థలో కూడా అత్యధికులు విద్యావంతులయ్యారని, వికలాంగులకు ఈరోజు 4000 రూపాయలు ఉపకార వేతనం అందుతున్నాయని, ఆరోగ్యశ్రీ ఏర్పాట్లు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దప్పు రామస్వామి, జోగు వెంకట్, కొమ్ము వెంకన్న, ఎర్ర సోమయ్య, గాదరి బాబు మాదిగ, ఆనంద్ మాదిగ, ఎల్లయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి తరంగాలు**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ పార్క్ లో ఎచ్ ఎస్ బి సి ఇండియా ది సోషల్ ల్యాబ్ యునైటెడ్ వే ముంబై వారి సహకారంతో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు, పార్క్ లో వాకింగ్ కు వచ్చే వారు వాడుకునేందుకు వీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ను కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సాయి బాబా కాలనీ వాసుల తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు వీలుగా మరియు పార్క్ కు వచ్చే వారి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, గుల్ మోహర్ పార్క్ కాలనీ వాసులు ఎంతో వినూత్నంగా ఆలోచించి అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ ఇతర ఇతర కాలనీ లకు ఆదర్శముగా నిలుస్తారు అని ఎమ్మెల్యే గాంధీ కొనియాడారు. కాలనీ లో పార్క్ ఇతర కాలనీ లకు ఆదర్శముగా నిలిచింది అని, పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణంలో నివసిస్తున్నారు అని, ఎంతో మందికి ప్రేరణ గా నిలిచారు అని , బోర్ నుండి వచ్చే నీటిని ఆర్ ఓ ప్లాంట్ మంచి నీటి శుద్ధి కేంద్రం ద్వారా మంచి నీటిగా శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకోవడం చాలా ఆభినదించదగ్గ విషయం అని , శుద్ధి చేసిన బోర్ వాటర్ ను మొక్కలకు, గ్రీనరీ కోసం మరియు ఇతర అవసరాల కోసం వాడుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నీటి బొట్టు ను ఒడిసిపట్టుకొని చక్కగా సద్వినియోగం చేసుకొని అవసరాలకు నీటి వింయోగించుకునే విషయంలో విజయవంతం అయ్యారు అని, కాలనీ ప్రెసిడెంట్ కాశిం గారిని మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యు బి డి డైరెక్టర్ విక్రమ్ చంద్ర మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ తదితరులుపాల్గొన్నారు.

# సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల, వన సంరక్షణ కార్యక్రమాలు




SAVE EARTH FOUNDATION
Save Water & Environment Protection
సేవ్ ఎర్త్ ఫౌండేషన్

**హైదరాబాద్, తరంగాలు**

వర్షాకాలం అడపాదడపా వర్షాలు కురుస్తున్న ఈ సందర్భంలో గతంలో మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జల సంరక్షణ వన సంరక్షణ కార్యక్రమాలను ఉధృతం చేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సేవా రత్న, పర్యావరణ మిత్ర, డాక్టర్ టి సురేందర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం లో కురిసే వర్షాలకు వచ్చే నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా జలమండలి వారితో కలిసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇంకుడు గుంతలను నిర్మింప చేయడం పాత వాటిని పునరుద్ధరించుకునేలా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ సీజన్లో యుబిడి, హెచ్ఎండిఏ, సోషల్ ఫారెస్ట్రీ, జిహెచ్ఎంసి సౌజన్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ పర్యావరణహిత, జనహిత స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో తమతో కలిసి పాల్గొన దలసిన వారు తమను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులను గురించిన సాంకేతిక సలహాలు సూచనలు కోసం విషయ పరిజ్ఞాన నిపుణులు జలమండలి సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ (091 99899 85102 వాట్సప్, 9963909741) ను లేదా తమ ప్రతినిధులను 9848 330 225 ఫోన్ నెంబర్ లలో సంప్రదించవచ్చు అన్నారు. తమ సంస్థతో కలిసి స్వచ్ఛంద సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం

### -కె.పి. వివేకానంద్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 - సూరారం డివిజన్ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో నెలకొని ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్లో మౌలిక వసతులైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులకు వ్యయ ప్రణాళికలను అధికారుల రూపొందించారని త్వరలోనే పనులకు శ్రీకారం చుడతామన్నారు. అంతేకాక నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ నేచర్ స్పేస్ వెంచర్ వాసులు నేటి ఈనాడు ఎడిటర్ కళ్యాణ్ రాజు,అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, పవన్, మూర్తి, తిరుపతి గోపాల్ రెడ్డి, నాగేశ్వర్ రావు, భాస్కర్, యోగేందర్, రవి తేజ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి శ్రీనివాస్ గారి శ్రద్ధాంజలి కార్యక్రమం లో ఈటెల రాజేందర్ గంగాధర్ రెడ్డి నివాళి అర్పించారు.





శేరిలింగంపల్లి తరంగాలు

మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ గారి శ్రద్ధాంజలి కార్యక్రమం లో పాల్గోని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి నివాళి అర్పించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సంధ్య కన్వెన్షన్ లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తండ్రి మాజీ రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ శ్రద్ధాంజలి సభకు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కలిసి పాల్గోని నివాళి అర్పించారు.

## గల్మోహర్ పార్క్ కాలనీ లో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**-గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**




శేరిలింగంపల్లి తరంగాలు

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గల్మహర్ కాలనీ పార్క్ లో హెచ్ఎస్‌బీసీ ఇండియా ది సోషల్ ల్యాబ్ యునైటెడ్ వే ముంబై వారి సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మాజీ కార్పొరేటర్ సాయి బాబా, కాలనీ వాసుల తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గుల్ మోహర్ పార్క్ లో బోర్ వాటర్ ను శుద్ధిచేసి కాలనీ అవసరాలకు వాడుకునేందుకు వీలుగా మరియు పార్క్ కు వచ్చే వారి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించు కోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. కాలనీ పార్క్ లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనంతో కూడిన ఆహ్లాదకరమైన చక్కటి వాతావరణంలో నివసిస్తున్నారు అని, ఎంతో మందికి ప్రేరణ గా నిలిచారు అని , బోర్ నుండి వచ్చే నీటిని ఆర్ ఓ ప్లాంట్ ద్వారా మంచి నీటిగా శుద్ధి చేసి కాలనీ అవసరాలకు వాడుకోవడం చాలా అభినదించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎల్ సంస్థ ప్రతినిధి కాశీ విశ్వనాథం, యూబీడి డైరెక్టర్ విక్రమ్ చంద్ర , మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ , గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం , గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ రఘు రాము, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ చారి, సభ్యులు పెంటోజి, శేఖర్ రావు, రాణి విక్టోరియా, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, కృష్ణ చారి, చలమరెడ్డి , నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు రామచందర్ యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు, సీనియర్ నాయకులు నరసింహ రావు, ప్రభాకర్, రమేష్, రంగస్వామి, విష్ణు, సురేష్, చిన్న, శివ రాజు, శ్రీను, యాదయ్య, నర్సింగ్ రావు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే మార్గంగా శ్రీ కృష్ణా యూత్ ప్రతి అడుగు ముందుకు వేస్తుంది







శేరిలింగంపల్లి తరంగాలు

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టెలికం నగర్ లక్ష్మీ అపార్ట్మెంట్ సభ్యుల విన్నపం మేరకు కృష్ణ యూత్ అధ్యక్షులు అభిషేక్ గౌడ్ ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో చిన్నారులకు గ్రౌండ్ లో క్రీడా పరికరాలను ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పాల్గొని ప్రారంభించారు. శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు జగదీశ్వర్ గౌడ్ నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని,సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని,శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి మరియు ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేరాల అదుపులో పోలీసులే కాదు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కుత్బుల్లాపూర్ తరంగాలు

చింతల్ 128డివిజన్ రంగా నగర్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను హ్యాట్రిక్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ గారు మాట్లాడుతూ సీసీ కెమెరాలు నేరాల నియంత్రణే కాకుండా నేరాల దర్యాప్తును వేగవంతం చేయడంలో పోలీసులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. నేరాల అదుపులో పోలీసులే కాదు... ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, ఎస్సైలు సతీష్ రెడ్డి, నాయుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ, మక్సూద్ అలీ, కర్నెకంటి మల్లేష్, దేగా కృష్ణమూర్తి, శ్రీశైలం, బండారు వరప్రసాద్ ప్రెసిడెంట్, జన్ను లక్ష్మణరావు జనరల్ సెక్రటరీ, కాట సతీష్ రాంప్రసాద్, సత్యనారాయణ, సురేందర్, రామకృష్ణ, ఎల్లప్ప, ఆనంద్, సరోజ, అముల సతీష్, పద్మ, లక్ష్మి నర్సయ్య, కుమార్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వాకింగ్ తోనే.. ఆరోగ్యమైన జీవితం










**-ఏగూర్ ఆసుపత్రి యాజమాన్యం.**
**-వాక్ థన్ నడక కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం**
**-జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి**

జడ్చర్ల, తరంగాలు

వాకింగ్ చేయండి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందండని మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల పట్టణ సీఐ ఆదిరెడ్డి అన్నారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలోని ఏగూర్ ప్రైమ్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన వాక్ థన్ నడక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని ఏగూరు ఆసుపత్రి ఆవరణ నుంచి ASR గార్డెన్ సమీపంలో గల మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన వాక్ థన్ నడక కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, మహిళలు, విద్యార్థులు, యువతి యువకులు వివిధ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ.. నేటి బిజీ లైఫ్‌స్టైల్‌లో కొందరు వ్యాయామం చేయడానికి సమయం ఇవ్వడం లేదని..వాకింగ్ చేయడం వల్ల ఎక్కువ లాభాలు ఉన్నాయని శరీర బరువు తగ్గడానికి, ఆరోగ్యంగా ఉండటానికి వాకింగ్ దోహద పడుతుందన్నారు. అనంతరం కొన్ని చట్టాలు, సమాజంలో ఎలా నడుచుకోవాలి అనే విషయాలపై ప్రజలకు వివరించారు. వాక్ థన్ నడక కార్యక్రమాన్ని నిర్వహించిన ఏగూర్ ఆసుపత్రి యాజమాన్యానికి సీఐ ఆదిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎగూర్ ఆసుపత్రి ఎండి డాక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. వాకింగ్ చేయకపోవడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ప్రతి ఒక్కరు నిత్యం వాకింగ్ ను అలవాటు చేసుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. వాక్ థన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేసిన ఆసుపత్రి సిబ్బందికి, ఈ వాకింగ్ లో పాల్గొని సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా డాక్టర్ అంకిత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వాకింగ్ పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ అంకిత్ పేర్కొన్నారు. అనంతరం వాక్ థన్ నడక కార్యక్రమంలో పాల్గొన్న పలువురిని శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించార

## బీ ఆర్ ఎస్ లో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట

**-బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కృతజ్ఞతలు**




బాలానగర్ తరంగాలు

బీ ఆర్ ఎస్ పార్టీ లో ఇక నుంచి ఉద్యమకారులకు, యువతకు పెద్దపీట వేస్తామని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాలోచనలు చేయడం ఎంతో సంతోషమని బీఆర్ఎస్ పార్టీ బాలానగర్ మండల నాయకులు లచ్చిరాం నాయక్ పేర్కొన్నారు. భవిష్యత్తులో బారాసనే ప్రభంజనం సృష్టించబోతుందని, ఉద్యమకారులకు యువతకు పార్టీలో ప్రాధాన్యత ఉండబోతుందని తెలిపారు. ఇటీవలి లోక్ సభ ఎన్నికల్లోనూ ఓడి పోవడంపై లోతుగా విశ్లేషణ జరిపిస్తున్నారని తెలిపారు. పార్టీ నాయకులు, కేడర్ తోపాటు వివిధ సంస్థలు, వర్గాల నుంచి అందిన నివేదికలు, సమాచారాన్ని క్రోడీకరించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరలోనే వివిధ పదవుల్లో యువతకు పెద్దపీట వేస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేస్తారు. అలాగె ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన నేతలకు పార్టీ బాధ్యతలు.. పార్టీ జిల్లా, రాష్ట్ర కమిటీల్లో ప్రధాన పదవులు కట్టబెట్టబోతున్నారని, ఇలాంటి విషయాలు ఎంతో ఆహ్వానించదగ్గ అంశాలని తెలిపారు.

## బిజినెస్

# గూగుల్ మ్యాప్స్‌కు బైబై..
## ఇక ఓలా మ్యాప్స్ పైనే క్యాబ్ రైడింగ్..
## ఎందుకంటే..?!




Ola Cabs - Ola Maps | ప్రముఖ క్యాబ్స్ రైడింగ్ కంపెనీ ఓలా క్యాబ్స్.. గూగుల్ మ్యాప్స్ నుంచి వైదొలిగింది. తమ కస్టమర్ల కోసం సొంతంగా ఓలా మ్యాప్స్ ఏర్పాటు చేసుకుంది. దీని ద్వారా ఒక ఏడాదిలో సుమారు రూ.100 కోట్ల నిధులు ఆదా చేస్తున్నట్లు తెలిపింది. గత నెలలో అజూర్ ( Azure ) నుంచి వైదొలుగుతున్నట్లు ఓలా క్యాబ్స్ సీఈఓ భవిష్ అగర్వాల్ ( Bhavish Agarwal ) ప్రకటించిన సంగతి తెలిసిందే. గత నెలలో అజూర్ నుంచి వైదొలిగాం. మేం గూగుల్ మ్యాప్స్ ( Google Maps ) నుంచి పూర్తిగా వైదొలిగాం. గూగుల్ మ్యాప్స్ వినియోగించుకోవడం వల్ల ఇప్పటి వరకూ ఏడాదికి రూ.100 కోట్లు ఖర్చు చేసేవారం. ఈ నెల నుంచి గూగుల్ మ్యాప్స్ కోసం పైసా కూడా ఖర్చు చేయనవసరం లేదు. ఈ నెల నుంచి పూర్తిగా సొంతంగా ఇన్ హౌస్ ఓలా మ్యాప్స్ ఆధారంగా క్యాబ్ సర్వీసులు నడుపుతాం. మీరు మీ స్మార్ట్ ఫోన్ లో ఓలా యాప్ చెక్ చేసుకోండి.. అవసరమైతే అప్ డేట్ చేసుకోండి' అని భవిష్ అగర్వాల్ తన 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' హ్యాండిల్ లో ప్రకటించారు.

# సుందర్ పిచాయ్ సక్సెస్ మంత్ర.. ఈ 10 సూత్రాలు పాటిస్తే
## ఏ రంగంలోనైనా దూసుకెళ్లొచ్చు

సాంకేతిక రంగంలో సుందర్ పిచాయ్ పరిచయం అక్కర్లేని పేరు. ఆయన ఆల్ఫాబెట్, గూగుల్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి. దార్శనికత కలిగిన నాయకుడు. అణకువతోపాటు పట్టుదల కలిగిన సుందర్.. సృజనాత్మకంగా ఆలోచిస్తాడు. భారతదేశంలో మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన పిచాయ్ చదువులో పటిష్ఠమైన పునాది, సాంకేతిక రంగంపై ఉత్సుకత కారణంగా సాంకేతిక దిగ్గజం గూగుల్‌కు బాస్ కాగలిగారు. ఏ రంగంలోనైనా రాణించడానికి ఆయన కార్పొరేట్ ప్రస్థానం నుంచి మనం పది సూత్రాలు నేర్చుకోవాలి.

**ఉత్సుకత**

ఏ రంగంలోనైనా ఎదగాలంటే దాని గురించి బాగా ఉత్సుకత కలిగి ఉండాలి. సుందర్ పిచాయ్‌కు సాంకేతికత అంటే ఎంతో ఇష్టం. అదే ఆయనను గూగుల్ నాయకత్వ బాధ్యతలు చేపట్టేలా చేసింది. కాబట్టి, ఏ అంశంపైన అయినాసరే ప్రశ్నలు అడగాలి. పరిస్థితుల గురించి అవగాహన చేసుకోవాలి.

**మూలాలు మరవొద్దు** ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మర్చిపోవద్దు. ఎదుటివాళ్లు ఎవరైనా సరే




వాళ్లను గౌరవించడం మన విధి. సుందర్ పిచాయ్ భారీ విజయాలు సాధించినప్పటికీ ఎంతో అణకువగా ఉంటారు.

**కష్టం ఫలిస్తుంది**

గూగుల్‌కు పెద్దతనం అంటే సుందర్ పిచాయ్ శ్రమించే తత్వం, సహనానికి కార్పొరేట్ ప్రపంచంలో దక్కిన గుర్తింపు. విజయం రాత్రికి రాత్రే సిద్ధించదు. నిరంతరం సహనంతో పరిశ్రమించాలి.

**చదువును తక్కువగా చూడొద్దు** ఇంజినీరింగ్, బిజినెస్‌లో సుందర్ పిచాయ్‌కు ఉన్న బలమైన నేపథ్యం కెరీర్‌లో అతని ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడింది. చదువు మనకు అవకాశాల ద్వారాలు తెరుస్తుంది. విమర్శనాత్మకంగా ఆలోచించే నైపుణ్యాలను పెంపొందిస్తుంది. అందుకే చదువును నిర్లక్ష్యం చేయకూడదు.

**ఆలోచనలు భారీగా** .పిచాయ్ నాయకత్వంలో గూగుల్ సంస్థ కృత్రిమ మేధ, సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, డ్రీమ్ బిగ్‌లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టింది. భారీ లక్ష్యాలకు భయపడకపోతేనే ఇలాంటి ప్రాజెక్టులు చేపట్టగలరు. అందువల్ల గొప్ప కలలు కనాలి. గొప్పగా పనిచేయాలి.

**తిరిగి ఇవ్వాలి** .మనం సాధించే విజయాలు ప్రపంచం మీద సానుకూల ప్రభావం చూపాలి. మన సంపదను పదిమంది మంచికి ఉపయోగించాలి. సుందర్ పిచాయ్ కూడా విద్య సాంకేతిక రంగాల్లో వసతుల కల్పనకు చొరవ చూపించారు.

**బృందంగా పనిచేయడం** .సుందర్ పిచాయ్‌కు జట్టుగా కలిసికట్టుగా పనిచేయడం విలువ తెలుసు. కాబట్టే, గూగుల్ లాంటి సంస్థలో బలమైన, ఒకరికొకరు సహకారం చేసుకునే బృందాలను ఏర్పాటు చేయగలిగాడు. ఇతరులతో కలిసి పనిచేయడం పనిలో వైవిధ్యానికి చోటిస్తుంది.

# వాట్సాప్ యూజర్లు ఈ టిప్స్ పాటిస్తే చాలు..
## ఆన్‌లైన్ మోసాల నుంచి తప్పించుకోవచ్చు..!

రోజురోజుకు సైబర్ మోసాలు పెరుగుతున్నాయి. ఇప్పుడు ప్రతి ఒక్కరూ వాడుతున్న స్మార్ట్ ఫోన్లలో వినియోగించే మెసేజింగ్ యాప్ వాట్సాప్ ద్వారా జరిగే మోసాలకు పరిమితుల్లేకుండా పోయాయి. యూజర్లు ఎంత అలర్ట్‌గా ఉన్నా సైబర్ కేటుగాళ్లు అమాయకులకు వల విసురుతున్నారు. బ్యాంకు కేవైసీ వివరాల పేరుతో మొదలు పెట్టి స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు ప్రేరేపించి.. అటుపై అమాయకుల బ్యాంకు ఖాతాల నుంచి మనీ దోచుకెళ్తున్నారు. కనుక ఇటువంటి మోసగాళ్ల మాయలో పడకుండా ఉండాలంటే వాట్సాప్‌లో మెసేజ్‌లు పెట్టే ముందు కొన్ని విషయాలు గుర్తు పెట్టుకోవాలని చెబుతున్నారు.



లాటరీ తగలిందని.. ఫ్రీ లోన్ ఇస్తామని.. అందుకు పర్సనల్ డిటైల్స్ సేకరించడానికి సైబర్ మోసగాళ్లు ఎత్తు వేస్తారు. ఇటువంటి సందేశాలు రాగానే నిజానిజాలు తెలుసుకోకుండా.. సదరు కంపెనీ వారు అడుగుతున్నారా.. బ్యాంకు అధికారులు ఎంక్వయిరీ చేశారా? అన్న సంగతి తెలియకుండా ప్రతిస్పందించవద్దని అంటున్నారు. గిఫ్ట్, డిస్కౌంట్స్ అనే పేరుతో లింకులు పంపుతారు. దాంతోపాటు గంటలోపే మీ పర్సనల్ డిటైల్స్ తెలుపాలని కోరతారు. అలా వచ్చిన లింక్ ల మీద క్లిక్ చేస్తే మీ పర్సనల్ డేటా వారికి చిక్కినట్లే.. అలాగే జాబ్ ఆఫర్లు, ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు అంటూ నకిలీ ఖాతాల నుంచి సమాచారం సేకరిస్తారు.. ఇటువంటి వారి భారీన పడకుండా ఉండాలంటే ఆగంతకుల నుంచి వచ్చే సందేశాలను చెక్ చేసుకున్నాకే సంప్రదింపులు జరుపాలి.

# 'నన్ను ఎవరూ అర్థం చేసుకోలే
## కాంట్రాక్ట్ రద్దుపై ఇషాన్

భారత ఆశాకిరణంగా పేరొందిన ఇషాన్ కిషన్ బ్లూ జెర్సీ వేసుకొని ఆరు నెలలు దాటింది. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్ధాంతరంగా స్వదేశం వచ్చేయడం.. ఆపై 'సెంట్రల్ కాంట్రాక్ట్' కోల్పోవడం.. ఇవన్నీ కిషన్ కెరీర్‌ను ఓ దశలో ప్రమాదంలో పడేశాయి. ఆ సమయంలో.. ఈ యంగ్‌స్టర్ అసలు ఎందుకలా చేశాడు? అని దేశమంతా మాట్లాడుకుంది. కానీ, ఇషాన్ మాట్లాడితే ఒట్టు. టీమిండియా టీ20 వరల్డ్ కప్ ట్రోఫీతో తిరిగి వచ్చాక ఇషాన్ తొలిసారి నోరు విప్పాడు. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఈ వికెట్ కీపర్ సంచలన విషయాలు వెల్లడించాడు. 'నాకు ప్రయాణ అలసట అనే సమస్య ఉంది. దాంతో, నేను మానసికంగా ఇబ్బంది పడ్డాను. ఈ క్రమంలోనే కొన్ని రోజులు మానసిక ఒత్తిడికి లోనయ్యా. ఆ సమయంలో ఇక లాభం లేదనుకొని కొన్ని రోజులు క్రికెట్‌కు బ్రేక్ ఇచ్చాను. అయితే.. దురదృష్టవశాత్తూ నా పరిస్థితిని మా ఇంట్లోవాళ్లు, కొందరు స్నేహితులు మినహా ఎవరూ అర్థం చేసుకోలేదు అని




వెల్లడించాడు.అంతేకాదు ఇప్పుడు తన ఆరోగ్యం, ఆలోచనా తీరు చాలా బాగుందని ఇషాన్ చెప్పాడు. 'ఇప్పుడు మానసికంగా చాలా బాగున్నా. భవిష్యత్ గురించి ఆందోళన చెందడం లేదు. వర్తమానంలో ఉంటున్నా. ఇప్పుడు నా దృష్టంతా ఉత్తమ ఆటగాడిగా ఎదగడం మీదే. మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చి.. మూడు ఫార్మాట్లలో ఆడతాననే నమ్మకం నాకుంది' అని ఇషాన్ వివరించాడు.

**అతడి ఎంపిక నచ్చక..**

బంగ్లాదేశ్‌పై డబుల్ సెంచరీతో ఇషాన్ ఒక్కసారిగా హీరో అయ్యాడు. వన్డేల్లో, టీ20ల్లో ఓపెనర్‌గా అతడి ప్లేస్ ఖాయం అనుకున్నారంతా. కానీ, దక్షిణాఫ్రికా సిరీస్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా జితేశ్ శర్మ ను ఎంపిక చేయడంలేదని, అందుకనే ఇషాన్ అర్ధాంతరంగా స్వదేశం వచ్చాడనే వార్తలు వినిపించాయి. ఆ తర్వాత కొన్ని రోజులకు యోగా ముద్రలో ఉన్న ఫొటోలతో కనిపించాడు. దాంతో, రంజీల్లో ఆడాల్సిందిగా ఇషాన్‌ను బీసీసీఐ ఆదేశించింది. అయినా మనోడు లెక్కచేయలేదు. చివరకు సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు చేశాక.. కిరణ్ మోరె అకాడమీతో వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ చేస్తూ కంటపడ్డాడు.

# ద్రవిడ్‌కు 'భారత రత్న' ఇవ్వాలి.. గవాస్కర్ డిమాండ్

భారత జట్టును పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిపిన రాహుల్ ద్రవిడ తన కలన నిజం చేసుకున్నాడు. ఒక ఆటగాడిగా సాధించలేని ఐసీసీ ట్రోఫీని కోచ్‌గా ముద్దాడి మురిసిపోయాడు. దాంతో, 17 ఏండ్ల కాలంలో ఏ కోచ్ వల్ల కాని ఘనతను ఈ దిగ్గజ క్రికెటర్ సొంతం చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో.. యావత్ దేశం గర్వపడేలా చేసిన ద్రవిడ్‌కు 'భారత రత్న' భారత ప్రభుత్వం ద్రవిడ్‌ను భారత రత్న పురస్కారంతో గౌరవిస్తే బాగుంటుంది. ఆ అవార్డుకు ద్రవిడ్ అన్ని విధాలా అర్హుడు. భారత జట్టుకు ఆడిన వాళ్లలో ద్రవిడ్ గొప్ప ప్లేయరే కాదు గొప్ప కెప్టెన్ కూడా. అంతేకాదు నేషనల్ క్రికెట్ అకాడమీ చైర్మన్‌గా.. ఆ తర్వాత హెడ్‌కోచ్‌గా పనిచేసిన ద్రవిడ్ ప్రతిభగల కుర్రాళ్లను వెలికితీయడంలో మొనగాడు' అని గవాస్కర్ అన్నాడు.



**ఏకైక క్రికెటర్ సచిన్..** ఇప్పటివరకూ భారత రత్న అవార్డు అందుకున్న ఏకైక క్రికెటర్ సచిన్ టెండూల్కర్. 2014లో ఈ పురస్కారం సచిన్‌ను వరించింది. అప్పటి నుంచి 10 ఏండ్లు గడుస్తున్నా మరే క్రికెటర్ ఈ అవార్డుకు నోచుకోలేదు. దాంతో, టీమిండియా 13 ఏండ్ల ట్రోఫీ కరువు తీర్చిన ద్రవిడ్‌కు ఈ అత్యుత్తన్నత పురస్కారం ఇవ్వాలని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.


**టటెస్టు స్పెషలిస్ట్‌గా..** రాహుల్ ద్రవిడ్ లేని భారత క్రికెట్‌ను ఊహించలేం. సచిన్ టెండూల్కర్ లు దూకుడును నమ్ముకొని స్టార్ ఆటగాళ్లుగా పేరుతెచ్చుకుంటే.. ద్రవిడ్ మాత్రం తన సొగసైన ఆట, బలమైన టెక్నిక్‌తో టెస్టు స్పెషలిస్ట్‌గా మారాడు.ఆస్ట్రేలియా గడ్డపై 2008లో తొలి టెస్టు విజయంలో ద్రవిడ్ కీలక పాత్ర పోషించాడు. కంగారూ పేస్ దళాన్ని సమర్థంగా ఎదుర్కొంటూ పెర్త్ టెస్టులో 93 పరుగులతో టీమిండియాను గెలిపించాడు

**తొలి విజయాన్ని రుచి చూసి..**

ఇక భారత్.. దాయాది పాకిస్థాన్‌పై 2005లో తొలి సిరీస్ గెలవడంలో ద్రవిడ్ రోల్ ఉంది. బౌన్సీ పిచ్‌లకు కేరాఫ్ అయిన దక్షిణాఫ్రికా గడ్డపై తొలి విజయాన్ని రుచి చూసిన కెప్టెన్ కూడా ద్రవిడే కావడం విశేషం. టెస్టుల్లో 36, వన్డేల్లో 12 సెంచరీలు బాదిన ద్రవిడ్ 2012లో తనకెంతో ఇష్టమైనక్రికెటకూ వీడ్కోలు

## స్పోర్ట్స్

# కెరీర్‌కు గుడ్‌బై చెప్పనున్న WWE స్టార్ జాన్ సినా..
## ఆఖరి పోరు ఎప్పుడంటే..?




: ప్రముఖ రెజ్లర్ స్టార్ జాన్ సినా కెరీర్‌కు గుడ్‌బై చెప్పనున్నట్లు ప్రకటించారు. 2025లో జరిగే రెసల్‌మేనియా తన చివరి పోటీ అని తెలిపారు. కెనడాలో జరుగుతున్న డబ్ల్యూడబ్ల్యూఈ ( WWE ) మనీ ఈవెంట్‌కు హాజరైన సినా ఆశ్చర్యకరంగా ఈ ప్రకటన చేశారు. జాన్ సినా 2001లో రెజ్లింగ్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 16 సార్లు ఛాంపియన్‌గా నిలిచారు. జాన్ సినా కొన్ని హాలీవుడ్ సినిమాల్లో నటించి ఆకట్టుకున్నారు. టీవీ షోల్లోనూ సందడి చేశారు. 'దాదాపు రెండు దశాబ్దాలకుపైగా రెజ్లింగ్‌లో ఉన్నా. ఎన్నో అనుభవాలను ఆస్వాదించా' అని జాన్ సినా తెలిపాడు. 'ఇప్పుడు వీడ్కోలు నిర్ణయం తీసుకొనేందుకు సరైన సమయం వచ్చిందని భావిస్తున్నా. డబ్ల్యూడబ్ల్యూఈకి ఉన్న ఆదరణ మాటల్లో చెప్పలేం. ఎల్లవేళలా మద్దతుగా నిలిచే అభిమానులే కీలకం. వారి వల్లే కెరీర్‌లో ఉన్నత స్థానాలకు వెళ్లగలం. నా రెజ్లింగ్ కెరీర్‌లో తెలుసుకొన్నది ఒక్కటే. కెనడా వాసులు ఎప్పుడూ రెజ్లింగ్‌ను ఆదరిస్తూనే ఉంటారు' అని సినా పేర్కొన్నాడు.

MOVIES TIME

సోమవారం 8 , జూలై 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# నెట్టింట శ్రీలీల జోరు.. నిశీధిని వెనక్కి నెట్టే అందం.

యంగ్ బ్యూటీ శ్రీలీల ఇప్పుడు సూపర్ ఫామ్‌లో ఉన్నారు. వరుస అవకాశాలతో టాలీవుడ్‌లో దూసుకుపోతున్నారు. త్వరలో అదర్ లాంగ్వేజెస్‌లోనూ తన మార్క్ చూపించేందుకు రెడీ అవుతున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద ఇంత బిజీగా ఉంటూనే సోషల్ మీడియాలోనూ స్పీడు పెంచారు ఈ బ్యూటీ. సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో రష్మిక మందన్న, అలియా భట్ మధ్య చాలా సిమిలారిటీస్ కనిపిస్తాయి. సినిమా సెలక్షన్‌లో పర్టిక్యులర్‌గా ఉండే ఈ బ్యూటీస్ సోషల్ మీడియాలోనూ అంతే యాక్టివ్‌గా ఉంటారు. సినిమా అప్‌డేట్స్ లేకపోయినా ఫొటోషూట్స్‌ను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌ను ఎంగేజ్ చేస్తుంటారు. ఇప్పుడు ఇదే స్టైల్ ఫాలో అవుతున్నారు శ్రీలీల. ప్రజెంట్ తెలుగులో మూడు సినిమాలు చేస్తున్నారు శ్రీలీల. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ ప్రాజెక్ట్ విషయంలోనూ శ్రీలీల పేరు వినిపిస్తోంది. అయితే ఈ సినిమాలేవీ ఇప్పట్లో ఆడియన్స్ ముందుకు వచ్చే ఛాన్స్ లేదు. అందుకే సినిమాలు లేకపోయినా... సోషల్ మీడియాలో హవా చూపిస్తున్నారు ఈ క్రేజీ బ్యూటీ. ఆన్‌లైన్‌లో వరుస ఫొటోషూట్స్‌తో హల్ చల్ చేస్తున్నారు శ్రీలీల. ట్రెడిషనల్, మోడ్రన్, గ్లామరస్ ఇలా అన్ని వేరియేషన్స్ చూపిస్తూ ఫొటోషూట్స్ చేస్తున్నారు. ప్రజెంట్ ఈ ఫోటోలు వైరల్ చేస్తూ పండగ చేసుకుంటున్నారు శ్రీలీల ఫ్యాన్స్.





# నాని 'సరిపోదా శనివారం' నుంచి ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ రిలీజ్

స్టార్ హీరో నాని నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్?గా నటిస్తుండగా.. ఎస్?జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు మూవీ నుంచి ప్రియాంక అరుళ్ మోహన్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు మేకర్స్. ఈ మూవీలో ప్రియాంక మోహన్ లేడి పోలీస్ చారులత పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతుంది. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రభాస్ ఏది అడిగినా చేసిపెట్టాలన్నదే నా కోరిక..

వెండితెర మేఘమైతే.. దానిపై మెరిసిన మెరుపు తీగ పాయల్ రాజ్‌పుత్. 'ఆర్ఎక్స్ 100'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి కుర్రాళ్ల గుండెల్లో గుబులు రేపింది. మొదటి చిత్రంతో హాట్ బ్యూటీగా గుర్తింపు పొందిన ఆమె వరుస అవకాశాలతో దూసుకుపోయింది. కానీ, కొందరు పనిగట్టుకొని తనను తప్పుదోవ పట్టించడంతో మోసపోయానని చెబుతున్నది పాయల్. ఇటీవల 'మంగళవారం' హిట్‌తో మళ్లీ లైమ్‌లైట్‌లోకి వచ్చిన ఈ నటి తాజాగా 'రక్షణ' సినిమాతో మరోసారి ప్రేక్షకులకు అందాల విందు చేయనుంది. హిట్ హీరోయిన్‌గా పేరొచ్చినా.. కెరీర్‌లో ఎత్తుపల్లాలు ఎదుర్కొన్న ఈ హాట్ హీరోయిన్ పంచుకున్న కబుర్లు ఇవి.. కథ డిమాండ్ చేస్తే బోల్డ్ సన్నివేశాల్లో నటించడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. 'ఆర్ఎక్స్ 100' కథలో భాగంగానే శృంగార సన్నివేశాలు ఉన్నాయి. కానీ, కథలో లేకున్నా.. అనవసరంగా అలాంటి సన్నివేశాలు జొప్పిస్తే మాత్రం ఒప్పుకోను. కెరీర్ మొదట్లో పంజాబీ టెలీ సీరియల్స్, సినిమాల్లో నటించాను. మరాఠీలో ఘనవిజయం సాధించిన 'సైరత్' చిత్రం పంజాబీ రీమేక్ నాకు మంచి గుర్తింపునిచ్చింది. ఆ చిత్రంలో నా నటనకు ఫిలింఫేర్ అవార్డు లభించింది. ఇక టాలీవుడ్‌లో 'ఆర్ఎక్స్ 100' సాధించిన సక్సెస్ నాకు వరుస అవకాశాలు తెచ్చిపెట్టింది. ఇలియానా, అనుష్కశెట్టి అంటే ఇష్టం. పవన్‌కళ్యాణ్ చిత్రాలు ఎక్కువగా చూస్తాను. అవకాశం వస్తే మహేశ్‌బాబు, ప్రభాస్ సినిమాల్లో చేయాలని ఉంది. ప్రభాస్ నా ఫేవరెట్. ఆయనకు లంచ్ ఏర్పాటు చేయాలనుకుంటున్నా. తను ఏది అడిగితే అది చేసిపెట్టాలని నా కోరిక. రాజ్మా రైస్ నాకు నాకు చాలా ఇష్టం. దాన్ని నేనే స్పెషల్‌గా వండి నా చేత్తో ప్రభాస్‌కు తినిపించాలని ఉంది. అలాంటి చాన్స్ వస్తే మాత్రం అస్సలు వదులుకోను. నేను ఎలాంటి పాత్రలు పోషించాలన్నది ప్రధానం కాదు.







# జై హనుమాన్'లో హనుమంతుడిగా మెగా హీరో.

ఈ ఏడాది హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ. 250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఎవరంటూ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో మొదట హనుమంతుడిగా టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి కనిపించబోతున్నట్లు.. ఆ తర్వాత బాలీవుడ్ స్టార్ హీరో కనిపించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హనుమాన్ నిర్మాత చైతన్యరెడ్డి హనుమాన్ పాత్రపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డితో కలిసి ఆమె నిర్మించిన చిత్రం 'డార్లింగ్'. అశ్విన్‌రామ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా చైతన్యరెడ్డి విలేకరులతో ముచ్చటించారు. డార్లింగ్ మూవీతో పాటు హనుమాన్ సినిమాపై రిపోర్టర్‌లు ప్రశ్నలు అడుగగా.. ఆమె సమాధానమిస్తూ.. జై హనుమాన్ సినిమాలో హనుమంతుడి పాత్ర ఎవరు నటిస్తారనే విషయం మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మా జర్నీని మొదలుపెట్టించింది హనుమానే, ఆయన వల్లే ముందుకు వెళ్తున్నామని చైతన్యరెడ్డి అన్నారు. ఆయన తన పాత్రలో ఏ హీరోని చూడాలనుకుంటే ఆ హీరోతోనే సినిమా జరుగుతుంది అయితే నా పర్సనల్ ఫస్ట్ ప్రిఫరెన్స్ మాత్రం రామ్ చరణ్ కి ఉంటుంది లేదా ఆయన తండ్రి చిరంజీవి నటించిన బాగుంటుందని ఆమె అన్నారు. ఇప్పుడే 'జై హనుమాన్' ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. 'హను-మాన్'ని మించేలా ఈ సినిమా ఉంటుంది. ఇందులో హనుమంతుడి పాత్ర ఎవరు చేస్తారనేది ఆ హనుమంతుడే డిసైడ్ చేస్తారు' అని చైతన్యరెడ్డి చెప్పారు.

# నాకు ఏదైనా సమస్య వస్తే ఆయన్నే పిలుస్తా: సీనియర్ నటి టబు



వెటరన్ నటుల లిస్ట్‌లో చేరిపోయినా టబును ఇప్పటికీ తెలుగువాళ్లు ఆరాధిస్తుంటారు. టాలీవుడ్‌లో టాప్‌హీరోల సరసన నటించిన ఈ భామ తాజాగా 'ఆరోం మే కహా దమ్ థా' సినిమాలో అజయ్ దేవ్‌గణ్‌తో స్క్రీన్ షేర్ చేసుకుంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అజయ్ దేవ్‌గణ్ గురించి టబు చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. 'అజయ్‌ని నేను చాలా గౌరవిస్తా నాకు చిత్ర నిర్మాతలతో ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు నా తరపున మాట్లాడటానికి అతణ్ని పిలుస్తాను. ఆయన కూడా నాతో అన్ని విషయాలను షేర్ చేసుకుంటారు. అంతేకాదు నాతో కలిసి పనిచేయడానికి ఎప్పుడూ రెడీగా ఉంటారు. మేము ఎంత క్లోజ్‌గా ఉన్నప్పటికీ నా నిర్ణయాలలో ఎప్పుడూ జోక్యం చేసుకోరు. ఒకరిని ప్రభావితం చేయడానికి అజయ్ ప్రయత్నించరు. ఆయన ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారు. ఇక, అజయ్ నా సోదరుడికి చిన్ననాటి స్నేహితుడు. సినిమాల్లోకి రాకముందే అజయ్ నాకు తెలుసు. ఆయన పెండ్లయ్యాక కూడా మా స్నేహంలో ఎలాంటి మార్పు రాలేదు. సినిమాలంటే అజయ్‌కు చాలా ఇష్టం. అయితే, ఆయన దర్శకుడు కావాలని అనుకున్నారు' అని చెప్పుకొచ్చింది సీనియర్ హీరోయిన్ టబు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**